


తెలుగు జాతీయ దినపత్రిక
అక్షర విజేత
నిజం నిర్భయం నిష్పక్షం
తెలంగాణ

RNI TELTEL/2021/81079
తెలుగు జాతీయ దినపత్రిక అక్షర విజేత
నిజం నిర్భయం నిష్పక్షం
B. ANIL KUMAR
CHAIRMAN & CHIEF EDITER
7702866885
9059324231
తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, తమిళనాడు, కర్ణాటక
DAIWIK PUBLICATIONS & BROADCASTING PVT. LTD.
www.aksharavijetha.com., epaper.aksharavijetha.com
email : vijethatelugudaily@gmail.com

సబ్ ఎడిటర్లు కావలెను.

ప్రారంభమైన అనతి కాలంలోనే తెలుగు రాష్ట్రాల ప్రజల అభిమానాన్ని చురగొంటూ తెలుగు మీడియా రంగంలో దూసుకుపోతున్న విజేత తెలుగు జాతీయ దినపత్రికకు సెంట్రల్ డిస్క్, జిల్లా టాబ్లాయిడ్‌లలో పని చేయుటకు సబ్ ఎడిటర్లు కావలెను.

ఎడిటింగ్ నైపుణ్యంతో పాటూ ఆకర్షణీయంగా పేజీనేషన్ చేయగలగాలి. కోరుకున్న వారికి వర్క్‌ఫ్రం హోమ్ కల్పించబడును.
సంప్రదించుటకు : 7702866885, 9059324231

సంపుటి-4 సంచిక-334 హైదరాబాద్ సంపాదకులు బి. అనిల్ కుమార్ శుక్రవారం 21, మార్చి 2025 హైదరాబాద్ పేజీ:16 వెల రూ. 6/-



# సంతోషానికి కేరాఫ్‌గా ఫిన్లాండ్

- 147 దేశాల సరసన .. 118వ స్థానంలో నిలిచింది.
- భారత్ స్థానంలో 118వ ప్లేస్‌కు చేరుకుంది.
- అమెరికా,యూకే, ఫ్రాన్స్ 24, 23, 33వస్థానాల్లో...

**అక్షర విజేత, హైదరాబాద్:**

సంతోషానికి కేరాఫ్‌గా ఫిన్లాండ్ మరోసారి అగ్రస్థానాన నిలిచింది. వరుసగా ఎనిమిదోసారి ప్రపంచంలోనే అత్యంత సంతోషకరమైన దేశంగా గుర్తింపు పొందింది. అంతర్జాతీయ ఆనంద దినోత్సవాన్ని పురస్కరించుకొని ఆక్స్‌ఫర్డ్ యూనివర్సిటీలోని వెల్‌బీయింగ్ రీసెర్చ్ సెంటర్ సంతోషకర దేశాల జాబితాను విడుదల చేసింది. సంపద, వృద్ధి, మానవ సంబంధాలు, మనుషుల మధ్య విశ్వాసం, ఆత్మ సంతృప్తి, సామాజిక మద్దతు, జీవితకాలం, స్వేచ్ఛ, దాతృత్వం, అవినీతి వంటి అంశాలను ప్రామాణికంగా తీసుకుని ఈ సర్వే చేపట్టింది. దాని ఫలితాల ఆధారంగా ఈ జాబితాను రూపొందించారు.

-మిగతా 2లో



# రేవంత్ పదవి గోవిందా..

- బీఆర్ఎస్ కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్ ఆరోపణలు
- 15మాసాలలో రేవంత్ రెడ్డి 40సార్లు ఢిల్లీకి
- రూ.30వేల కోట్లు ఢిల్లీకి కప్పం కట్టారు.
- శూన్యం నుండి సునామి సృష్టించిన మహా నాయకుడు కేసిఆర్
- రాష్ట్రంలో సగం మంది రైతులకు రుణమాఫీ జరగలేదు..

**అక్షర విజేత, నల్లగొండ**

తెలంగాణ సంపదను సీఎం రేవంత్ రెడ్డి ఢిల్లీ పెద్దలకు కప్పం కట్టారని బీ ఆర్ఎస్ కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్ తీవ్ర ఆరోపణలు చేశారు. సూర్యాపేటలో నేడు జరిగిన కార్యకర్తల సమావేశంలో మాట్లాడుతూ, అధికారంలోకి వచ్చిన 15 మాసాల కాలంలో రేవంత్ రెడ్డి 40సార్లు ఢిల్లీకి వెళ్ళాడని వెళ్లినప్పుడల్లా డబ్బులను అక్కడి పెద్దలకు కడుతూ వస్తున్నారని ఆరోపించారు. ఇప్పటికే రూ.30వేల కోట్లు కప్పం కట్టారని అంటూ ఆ కప్పం కట్టకపోతే హైదరాబాదుకు వచ్చేసరికి ఆయన పదవి పోతుందని ఎద్దేవా చేశారు. శూన్యం నుండి సునామి సృష్టించిన మహా నాయకుడు కేసిఆర్ అని కొనియాడారు. కెసిఆర్ పార్టీ స్థాపించినప్పుడు ఆయనకు కండబలం, అంగ బలం, ఆర్థిక బలం, కుల బలం లాంటివి ఏమీ లేవని ప్రజల్లో ఉన్న తెలంగాణ కాంక్షనే గొప్ప ఉద్యమానికి ఊపిరి పోసిందని అన్నారు.

-మిగతా 2లో



# ప్రజలకు ఇచ్చిన హామీలు అమలు చేస్తాం

- ఇందిరమ్మ పాలనలో అభివృద్ధి బాటలో రాష్ట్రం
- రాష్ట్రంలో అప్పుల్లో ఉన్నా
- గత ప్రభుత్వ పాలనలో ఎన్నో అక్రమాలు
- ఏడాదిలోనే 57,626 ఉద్యోగాలను భర్తీ
- రాజీవ్ ఆరోగ్యశ్రీ పథకంలో పది లక్షల వరకూ ఉచిత
- దేశ చరిత్రలోనే తొలిసారి సన్న బియ్యాం పంపిణీ
- మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి

**అక్షర విజేత, ఖమ్మం**



రాష్ట్రం అప్పుల్లో మునిగి ఉన్నా ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేరుస్తామని రాష్ట్ర రెవెన్యూ, గృహనిర్మాణ, సమాచార శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి అన్నారు. గురువారం ఖమ్మం జిల్లాలోని పెనుబల్లి మండలంలోని రామచంద్రాపురం గ్రామాన్ని మోడల్ గ్రామంగా ఎంపిక చేసి అభివృద్ధి పనులను వేగవంతం చేస్తున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన గ్రామంలో ఇందిరమ్మ ఇళ్లకు శంకుస్థాపన చేసి, పలు అభివృద్ధి కార్యక్రమాలను ప్రారంభించారు. మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ, సాధించుకున్న తెలంగాణ రాష్ట్రంలో గత ప్రభుత్వ హయాంలో సరైన అభివృద్ధి జరగలేదని ఆరోపించారు. గత 15 నెలలుగా ఇందిరమ్మ పాలనలో రాష్ట్రం అభివృద్ధి బాటలో నడుస్తోందని తెలిపారు. ప్రతి పేదవాడికి అండగా నిలిచే విధంగా ప్రభుత్వం పని చేస్తోందని స్పష్టం చేశారు.

-మిగతా 2లో



# భారీ ఎన్‌కౌంటర్.. 30కి చేరిన మృతుల సంఖ్య

**అక్షర విజేత, హైదరాబాద్:**

ఛత్తీస్‌గఢ్‌లోని అండ్రీ అడవుల్లో జరిగిన రెండు వేర్వేరు ఎన్‌కౌంటర్లలో 30 మంది మావోయిస్టులు మరణించారు. ఈ పోరులో డీఆర్‌జీ జవాన్ కూడా ప్రాణాలు కోల్పోయారు. బీజాపూర్ జిల్లాలో జరిగిన ఎన్‌కౌంటర్‌లో 26 మంది, కాంకేర్ జిల్లాలో జరిగిన ఎదురుకాల్పుల్లో నలుగురు మావోలు మరణించారు. ఇంకా ఎదురుకాల్పులు కొనసాగుతున్నట్లు సమాచారం. మృతుల సంఖ్య ఇంకా పెరిగే అవకాశం ఉన్నట్లు తెలుస్తోంది.

వివరాలు 2లో..

# సినీ సెలబ్రిటీలపై బెట్టింగ్ యాప్ ఉచ్చు..

- ఇప్పటికే 11మంది ఇన్ ఫ్లూయన్సర్లపై కేసు
- తాజాగా 25మంది సినీ నటినటులపై ఎఫ్ఐఆర్
- రానా, ప్రకాష్ రాజ్, విజయ్ దేవరకొండ, నిధి అగర్వాల్, మంచు లక్ష్మీలకు పోలీసుల పిలుపు

వివరాలు 2లో..



# తెలంగాణలో.. మిస్ వరల్డ్ పోటీలు

**అక్షర విజేత, హైదరాబాద్:**




మే నెలలో మిస్ వరల్డ్ పోటీలను తెలంగాణ సంస్కృతి ఉట్టిపడేలా నిర్వహిస్తామని పర్యాటక శాఖ కార్యదర్శి స్మితా సబర్వాల్ అన్నారు. మిస్ వరల్డ్ పోటీల నిర్వహణపై ఆమె మాట్లాడుతూ.. తెలంగాణ త్రిలింగ దేశంగా ప్రాముఖ్యత కలిగిందని, ఈ ప్రాంతానికి 2,500 ఏళ్ల చరిత్ర ఉందని తెలిపారు. రాష్ట్రం ఏర్పడిన 11 ఏళ్లలో ఎంతో వృద్ధి సాధించినట్లు చెప్పారు. రామప్ప, వేయి స్తంభాల గుడి, చార్మినార్, గోల్కొండ కోటలాంటి అద్భుతమైన కట్టడాలు ఉన్నాయని అన్నారు. మెడికల్ టూరిజంలో తెలంగాణకు చాలా ప్రాముఖ్యత ఉందని గుర్తు చేశారు. సినిమా, ఆహార రంగాల్లో తెలంగాణ పెట్టింది పేరని స్మితా సబర్వాల్ తెలిపారు.

# సంతోషానికి కేరాఫ్‌గా ఫిన్లాండ్

ఇందులో మరోసారి ఫిన్లాండ్ అగ్రస్థానంలో నిలవగా, తర్వాతి స్థానాల్లో డెన్మార్క్, ఐస్‌లాండ్, స్వీడెన్ ఉన్నాయి.ప్రపంచంలో ఐదో అతిపెద్ద ఆర్థిక వ్యవస్థను కలిగి ఉన్న భారత్ ఈ జాబితాలో వెనుకపడింది. 147 దేశాల సరసన 118వ స్థానంలో నిలిచింది. అయితే, గతేడాదితో పోలిస్తే ఈ ర్యాంక్ కాస్త మెరుగవడం ఊరటనిచ్చే విషయం. గతేడాది ఈ జాబితాలో భారత్ 126వ స్థానంలో నిలవగా, ఈసారి 8 ర్యాంకులు మెరుగై, 118వ ప్లేస్‌కు చేరుకుంది.అమెరికా, యూకే, ఫ్రాన్స్ వరుసగా 24, 23, 33వ స్థానాల్లో నిలిచాయి. గతేడాది 23వ స్థానంలో నిలిచిన యూఎస్ ఈ సారి ఒక ర్యాంకు దిగజారింది. 2012లో 11వ స్థానంలో నిలిచిన అమెరికా, ఇప్పుడు 24వ స్థానానికి పడిపోవడం గమనార్హం. గత రెండు దశాబ్దాలుగా అమెరికాలో ఒంటరిగా భోజనం చేసే వారిసంఖ్య 53 శాతం పెరిగిందని ఈ నివేదిక పేర్కొంది.మరోవైపు తీవ్ర అంతర్యుద్ధంతో కొట్టిమిట్టాడుతున్న ఆఫ్ఘనిస్థాన్ అట్టడుగు స్థానం (147)లో నిలిచింది. పశ్చిమ ఆఫ్రికాలోని సియెర్రా లియోన్ (146), లెబనాన్(145) చివరి వరసలో నిలిచాయి. ఇజ్రాయెల్ (8), కోస్టారికా (6), మెక్సికో (10) దేశాలు టాప్-10లో చోటుదక్కించుకున్నాయి.

# ప్రజలకు ఇచ్చిన హామీలు అమలు చేస్తాం

**రాష్ట్రంలో అప్పుల్లో ఉన్నా**

రాష్ట్రం అప్పుల బాదుడులో ఉన్నప్పటికీ, ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేస్తామని మంత్రి స్పష్టం చేశారు. ప్రభుత్వం ఏర్పడి ఏడాదిలోనే 57,626 ఉద్యోగాలను భర్తీ చేశామని తెలిపారు. రాజీవ్ ఆరోగ్యశ్రీ పథకంలో పది లక్షల రూపాయల వరకూ ఉచిత వైద్యం అందిస్తున్నామని పేర్కొన్నారు. వచ్చే ఉగాది నుంచి సన్న బియ్యం పంపిణీని ప్రారంభిస్తామని వెల్లడించారు. దేశ చరిత్రలోనే తొలిసారి సన్న బియ్యానికి 500 రూపాయల బోనస్ అందించిన ప్రభుత్వం తమదేనని తెలిపారు.

**గత ప్రభుత్వ పాలనలో ఎన్నో అక్రమాలు**

గత ప్రభుత్వ పాలనలో ఎన్నో అక్రమాలు జరిగాయని, వాటిని సరిచేస్తూ అప్పులను తీర్చుతున్నామని మంత్రి పేర్కొన్నారు. గత ప్రభుత్వం ఇచ్చిన హామీలు అమలు చేయకుండా ప్రజలను మోసం చేసిందని విమర్శించారు. మళ్లీ అధికారంలోకి వస్తామంటూ కలలు కంటున్నారని మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్‌పై మండిపడ్డారు. రామచంద్రాపురం గ్రామాన్ని పైలట్ ప్రాజెక్టుగా ఎంపిక చేసి ఇళ్ల నిర్మాణాన్ని చేపట్టినట్టు మంత్రి వెల్లడించారు. ఇంకా మిగిలిన అర్హులందరికీ ఇళ్ల మంజూరుకు సంబంధించి అధికారులను ఆదేశించినట్టు తెలిపారు. ఫారెస్ట్ , ప్రైవేట్ భూముల్లో ఇబ్బందులు ఎదుర్కొంటున్న వారికి పరిష్కారం చూపేందుకు చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. మాజీ ప్రభుత్వం సీతారామ ప్రాజెక్టుపై అలసత్వం వహించిందని విమర్శించిన పొంగులేటి, ప్రస్తుత ప్రభుత్వం ఆ పనులను వేగంగా ముందుకు తీసుకెళ్లిందని తెలిపారు. ఈ ప్రాజెక్టు పూర్తయితే చెరువులు నిండుగా ఉండేలా నీటి సరఫరా నిరంతరంగా ఉంటుందని, రైతులకు సాగునీటి కోసం ఎలాంటి ఇబ్బందులు ఉండవన్నారు. ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధి పనులను ప్రజలు గమనించి, భవిష్యత్తులో జరిగే ఏ ఎన్నికల్లోనైనా ఇందిరమ్మ ప్రభుత్వానికి మద్దతు తెలియజేయాలని మంత్రి పొంగులేటి ప్రజలను కోరారు.

# సినీ సెలబ్రిటీలపై.. బెట్టింగ్ యాప్ ఉచ్చు..

**అక్షర విజేత, హైదరాబాద్:**

బెట్టింగ్ యాప్‌లను ప్రమోషన్ చేస్తున్న వారి పనిపట్టే పనిలో పోలీసులు పడ్డారు.. ఇప్పటి వరకు ఇన్ ఫ్లూయన్సర్లపై పడిన అధికార యంత్రాంగం తాజాగా సినీ సెలబ్రిటీస్ వైపు దృష్టి సారించింది.. ఒక్కక్కరిపై కేసు నమోదు చేసి వారిని విచారణకు పిలుస్తున్నది.. ఇంకా ఎంత మంది బెట్టింగ్ యాప్స్ ప్రమోషన్ చేస్తున్నాను, వారి నుంచి నిర్వాహకులు ఎంత ఆదాయం సంపాదించారు తదితర .. ఆధారాలను సేకరిస్తున్నారు పోలీసులు. హవాలా రూపంలో.. మనీ లాండరింగ్ జరిగిందని తెలియడంతో.. బెట్టింగ్ యాప్స్ కేసులోకి ఈడీ ఎంట్రీ ఇచ్చింది. దీంతో.. బెట్టింగ్ ప్రమోషన్ చేసిన వారిలో ఆందోళన నెలకొంది. ఇప్పటికే పలువురు ఇన్‌ఫ్లూయెన్సర్ల మొబైల్ ఫోన్ స్విచ్ ఆఫ్ చేశారు. వారి కోసం ప్రత్యేక బృందాలు ఏర్పాటు చేసి గాలించడంతో పాటు.. టెక్నికల్‌గానూ వారి లొకేషన్లు గుర్తించే పనిలో ఉన్నారు పోలీసులు.ఇటీవలే పోలీసుల విచారణకు హాజరైన టేస్టీ తేజాను ఇదే అంశంపై ప్రశ్నించారు. యాప్ నిర్వాహకులు ఎలా మిమ్మల్ని కాంటాక్ట్ అవుతున్నారు, వారి నుంచి ఎలాంటి నజరానా పొందారనే వివరాలు రాబట్టారు పంజాగుట్ట పోలీసులు.తాజాగా హీరోయిన్లు హీరోలతో పాటు మరికొంతమంది ఇన్‌ఫ్లూయెన్సర్లపై నిఘా ఉంచారు. ఇదిలా ఉంటే బెట్టింగ్ యాప్ ప్రమోట్ చేసిన సెలబ్రెటీల పై మియాపూర్ పోలీసులు కేసు నమోదు చేశారు. మంచు లక్ష్మీ, నిధి అగర్వాల్ సహా 25 మంది సినీ సెలబ్రిటీస్ పై కేసు నమోదు చేశారు పోలీసులు. వీరిలో రానా, ప్రకాష్ రాజ్, విజయ్ దేవరకొండ పేర్లు కూడా ఉన్నాయి. వీరితోపాటు.. శోభాశెట్టి, అమృత చౌదరి, నాయని పావని, పండు, నేహా పఠాన్, పద్మావతి, ఇమ్రాన్ ఖాన్, హర్షసాయి, బయ్యా సన్నీయాదవ్, శ్యామల, విష్ణుప్రియ, టేస్టీ తేజ, రీతూ చౌదరిపై కేసు నమోదు చేశారు పోలీసులు.

# రేషన్ కార్డులకు మోక్షమెప్పుడు?

**ఎడిటర్ డా॥అనిల్ కుమార్**

పేదల సంక్షేమం, వివిధ పథకాల అర్హుల గుర్తింపు కోసం ప్రభుత్వం రేషన్ కార్డును ప్రామాణికంగా తీసుకుంటుంది. అలాంటి ప్రాధాన్యత ఉన్న రేషన్ కార్డుల మంజూరు విషయంలో గత బీఆర్ఎస్ ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరించింది. కొత్తగా కాంగ్రెస్ ప్రభుత్వమైన రేషన్ కార్డులిస్తుందమోనని ప్రజలు గంపెడాశతో ఎదురుచూస్తుంటే కాలయాపనే కనిపిస్తున్నది. రేషన్ కార్డులు కావాలంటే ప్రజాపాలనలో దరఖాస్తులు చేసుకోవాలని ప్రభుత్వం ఆర్భాటం చేసింది. దరఖాస్తు చేసుకుని నెలలు గడుస్తున్నా కార్డుల జారీలో అతీగతి లేదు. దీని మూలంగా పేదలు అనేక సంక్షేమ పథకాలకు దూరమవుతున్నారు. రాష్ట్రవ్యాప్తంగా సుమారు నలభై లక్షల మందికి పైగారేషన్ కార్డుల కోసం ఎదురుచూస్తున్నారు. ప్రతి సంవత్సరం కుటుంబాల సంఖ్య పెరుగుతున్నప్పటికీ దానికి అనుగుణంగా రేషన్ కార్డుల సంఖ్య మాత్రం పెరగటం లేదు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన నాటి నుంచి నేటి వరకు రాష్ట్ర పౌరసరఫరాల శాఖ మంత్రి మాటలు పేపరు ప్రకటనకే పరిమితమయ్యాయి తప్ప కార్డులు మాత్రం వచ్చింది లేదు. రేషన్ కార్డుల కోసం మీసేవా కేంద్రాల్లో దరఖాస్తులను చేసుకోవాలని సర్కార్ చెప్పగా అక్కడ కూడా వంద రూపాయలు ఖర్చు చేసి దరఖాస్తు చేసుకుంటే రేపు,మాపు, ఉగాది పండగకు కార్డులిస్తామంటూ వాయిదాలు వేస్తున్నారే తప్ప పేద ప్రజల సమస్యల్ని అర్థం చేసుకోవడం లేదు.ఈ పదకొండు సంవత్సరాల కాలంలో రాష్ట్రవ్యాప్తంగా లక్షలాదిమంది నూతనంగా వివాహం చేసుకున్నవారు పెళ్లి తర్వాత ఉమ్మడి కుటుంబం నుండి విడిపడిన కుటుంబాలు లక్షల సంఖ్యలో ఉన్నవి.కాని వారికి నేటికీ రేషన్ కార్డులు లేవు. రేషన్ కార్డు కావాలని తహసీల్దార్ మీసేవా కేంద్రాల చుట్టూ పేదలు చెప్పులు అడిగేలా తిరుగుతున్న పట్టించుకునే నాథుడే కరువయ్యాడు. కొత్తగా వివాహం చేసుకుని పిల్లలు పుట్టి సంవత్సరాలు గడుస్తున్నా రేషన్ కార్డులు వారికి లేకపోవడం వల్ల పౌరసరఫరాల ద్వారా పంపిణీ చేసే రేషన్ బియ్యం అందడం లేదు. రాష్ట్ర ప్రభుత్వం పేదల అభ్యున్నతి కోసం ప్రవేశపెట్టామంటున్న ఆరు గ్యారెంటీ స్కీములతో పాటు పలు సంక్షేమ పథకాలకు అర్హతకు కూడా ఇదే రేషన్ కార్డు తప్పనిసరి చెబుతున్నారు.మరి అలాంటప్పుడు రేషన్‌కార్డులు ఇవ్వకపోవడం ప్రభుత్వ వైఫల్యమేనని దరఖాస్తుదారులు వాపోతున్నారు.ముఖ్యంగా ప్రభుత్వ సబ్సిడీ స్కీములు, విద్యార్థుల స్కాలర్ షిప్‌లు, ఫ్యామిలీ, ఇన్కమ్ సర్టిఫికెట్, ఉచిత కరెంటు, సబ్సిడీ గ్యాస్, ఇందిరమ్మ ఇండ్లు, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, రైతు భరోసా, రుణమాఫీ ఇవి గాక అనేక ప్రభుత్వం ద్వారా లబ్ధి పొందే అనేక అవసరాలకు రేషన్ కార్డులేక పేదలు తీవ్రంగా నష్టపోతున్నారు.పేదలకు ఎంతో అవసరమైన రేషన్ కార్డుల ప్రాధాన్యతను అర్థం చేసుకుని తెలంగాణ ప్రభుత్వం అర్హులైన పేదలందరికీ ఇకనైనా కార్డులు ఇవ్వాలని ప్రజలు కోరుతున్నారు.

# రేవంత్ పదవి గోవిందా..





ఉమ్మడి నల్లగొండ జిల్లాలో 11 ఎమ్మెల్యే స్థానాలు, రెండు ఎంపీ స్థానాలలో బీ ఆర్ఎస్ ఓడిపోతే నల్లగొండ జిల్లాలో పార్టీ పని అయిపోయిందని కొంతమంది నాయకులు అవాకులు, చవాకులు పేలాలని వారికి ఈ సమావేశానికి వచ్చిన కార్యకర్తల బలమే బుద్ధి చెబుతుందని అన్నారు.

బీఆర్ఎస్ పార్టీ మూడు పాత్రల్లో అద్భుతమైన విజయం సాధించిందని అన్నారు. 14సంవత్సరాలు ఉద్యమ పార్టీగా, పది సంవత్సరాలు అధికారంలో ఉంటూ తెలంగాణ అభివృద్ధిలో, 15మాసాల నుండి ప్రతిపక్ష పార్టీగా అనునిత్యం ప్రజల పక్షాన నిలవడం ఆనందంగా ఉందన్నారు. చిన్న వయసులో సీఎం అయిన రేవంత్ రెడ్డి పర్సనాలిటీ పెంచుకుంటారని అనుకుంటే పర్సంటేజీలను పెంచుకుంటున్నారని కేటీఆర్ ఆరోపించారు. వికృత మనస్తత్వంతో రేవంత్ రెడ్డి తెలంగాణ వనరులను దోచుకుంటున్నారని ఆరోపించారు.

కాళేశ్వరం ప్రాజెక్టుతో రెండున్నర లక్షల ఎకరాలకు సాగునీరు అందించి ఉమ్మడి నల్లగొండ జిల్లాలో బంగారం లాంటి పంటలను పండించామని చెప్పారు. అసమర్థ పాలనతో సూర్యాపేట జిల్లాలో గోదావరి జలాలు అందక వేలాది ఎకరాల భూమి నిలువునా ఎండిపోతుందని ఆవేదన వ్యక్తం చేశారు. ఉమ్మడి నల్లగొండ జిల్లాలో 11 మంది కాంగ్రెస్ ఎమ్మెల్యేలను, ఇద్దరు ఎంపీలను సమర్థవంతంగా ఎదుర్కొంటూ వారికి ధీటుగా జవాబు చెబుతున్నారంటూ కితాబునిచ్చారు. ఎస్ఎల్బీసీ సొరంగంలో 8 మంది కార్మికులు గల్లంతయితే వారిని ఎలా కాపాడాలో దృష్టి సారించకుండా పరామర్శకు వెళ్లిన ఓ మంత్రి అక్కడ చేపల కూర వండించుకున్నారని అంటే ఈ మంత్రులకు సామాన్యుల ప్రాణాలపై ఎంతటి ప్రేమ ఉందో తెలుస్తుందని అన్నారు.రాష్ట్రంలో సగం మంది రైతులకు కూడా రుణమాఫీ జరగలేదని కేటీఆర్ విమర్శించారు. రుణమాఫీ పథకం అమలు కోసం రూ. 49,500 కోట్లు కావాలని నిర్ణయించగా మూడో రోజు అది 40 వేల కోట్లకు చేరిందని అన్నారు. క్యాబినెట్ లో రుణమాఫీకి రూ. 31 వేల కోట్లు మంజూరు చేస్తామని చెప్పిన ప్రభుత్వం అనంతరం రుణమాఫీ కోసం కేవలం రూ 26,500 కోట్లు మంజూరు చేస్తున్నామని చెప్పిందని కేటీఆర్ గుర్తు చేశారు. ఇందులో కేవలం 20 వేల కోట్లు మాత్రమే ఖర్చు చేసినట్లు స్వయంగా ఆర్థిక మంత్రి ప్రకటించారని ఇలాంటప్పుడు రైతులందరికీ రుణమాఫీ చేసినట్లు ఎలా అవుతుందని కేటీఆర్ ప్రశ్నించారు.

**అసూయ, ద్వేషం, అసత్య ఆరోపణల తోనే టీఆర్ఎస్ ఓటమి.**

అసూయ, ద్వేషం, అసత్య ఆరోపణలతోనే టీఆర్ఎస్ గత ఎన్నికల్లో ఓడిపోయిందని కేటీఆర్ చెప్పారు. కెసిఆర్ పాలనలో తెలంగాణ రాష్ట్రం అన్ని రంగాల్లో అభివృద్ధి సాధించిన ప్రజలు ఎందుకు ఓటేయలేదని ప్రతి నాయకుడు ఆలోచించాలని సూచించారు. తాను నల్లగొండ జిల్లాకు చెందిన ఓ రచయిత ను నల్లగొండ జిల్లాలో పార్టీ ఘోర ఓటమికి కారణం ఏంటని ప్రశ్నించగా ఆయన అసూయ, దేశం, ఆశతోనే కేసీఆర్ ను ఓడించారని చెప్పారని తెలిపారు.

బొల్లం మల్లయ్య యాదవ్ కారు కొంటే ప్రజల సొమ్ముతో జల్సా పడుతున్నాడని ఈర్ష పడ్డారని, మరో ఎమ్మెల్యే కొత్త షర్టు వేసుకున్నా ప్రజల సొమ్మేనని ప్రచారం చేశారని ఆయన అన్నారు. కెసిఆర్ పెద్ద దొర అని, ఆయనది దొరల పాలన అని,



తెలంగాణ వస్తే ఆయన కుటుంబం కోసమే తెలంగాణను తెచ్చుకున్నారని ఇలా ప్రతి ఒక్కరి మదిలో కేసీఆర్ పై ద్వేషం పెంచారని కేటీఆర్ ఆవేదన వ్యక్తం చేశారు.

కానీ ప్రజలు ఇప్పుడు కేసీఆర్ ను దూరం చేసుకున్నందుకు బాధపడుతున్నారని అన్నారు. మళ్లీ అధికారం బీ ఆర్ఎస్ దేనని ఆయన ధీమా వ్యక్తం చేశారు. పార్టీ కోసం కష్టపడి పనిచేసిన వారికి భవిష్యత్తులో పదవులు వస్తాయని కార్యకర్తలకు సూచించారు. వరంగల్ లో నిర్వహించే పార్టీ 25 సంవత్సరాల వేడుకలకు భారీ సంఖ్యలో కార్యకర్తలు తరలి రావాలని ఆయన పిలుపునిచ్చారు.



# పారిశ్రామిక వ్యర్థాలతో..మంజీరాకు ముప్పు

- విషం కక్కుతున్న నక్కవాగు
- 15 కిలో మీటర్ల మేర భూగర్భ జలాలు కలుషితం
- పంటలు పండించొద్దన్న వ్యవసాయ నిపుణులు
- మత్స్య సంపద, పశుపోషణపై తీవ్ర ప్రభావం
- పీసీబీ అధికారుల మొక్కుబడి తనిఖీలు
- మంజీరాను రక్షించాలి.. వ్యర్థాలను అరికట్టాలి



**అక్షర విజేత, మెదక్**

దేశంలోనే ఔషద కేంద్రమైన తెలంగాణలోని పటాన్‌చెరు-బొల్లారం పారిశ్రామిక ప్రాంతంలో దశాబ్దాల కాలంగా బల్క్ డ్రగ్ తయారీదారులు పర్యావరణాన్ని పాడు చేస్తున్నాయని 1997లోనే సుప్రీంకోర్టు తప్పుపట్టింది. పరిశ్రమల నుంచి వెలువడే అత్యంత విషపూరిత వ్యర్థాలను నీటి వనరుల్లోకి వదులుతున్నారని హెచ్చరించింది. అప్పట్లో కొన్ని వ్యర్థ శుద్ధి కేంద్రాలను ఏర్పాటు చేసినా రసాయన వ్యర్థాలతో కూడిన కాలుష్య జలాలు పటాన్‌చెరు పారిశ్రామిక ప్రాంతంలో ప్రవహించే నక్కవాగు, సమీపంలో ఉన్న చెరువుల్లో కలుస్తున్నాయి. అక్కడి నుంచి దిగువన ఉన్న మంజీరాలో కలుస్తుండటంతో కాలుష్య ధారగా మారింది. నీటి వనరుల్లోకి విడుదలయ్యే పారిశ్రామిక వ్యర్థాలు ఆ నీటి భౌతిక రసాయన కూర్పును మార్చి నీటి నాణ్యతను మార్చి దాన్ని తాగడానికి పనికిరానివిగా, జీవులకు విషపూరితం చేస్తాయని శాస్త్రీయంగా రుజువైంది. నక్కవాగు ప్రవహించే ప్రాంతమంతా భూగర్భ జలాలు కలుషితం అయినందున పంటలు పండించడానికి భూసారం పనికిరాదని వ్యవసాయ నిపుణులు తేల్చారు.

నక్కవాగులో రసాయన వ్యర్థాలు

పటాన్‌చెరు మండలంలో ప్రారంభమయ్యే నక్కవాగు సంగారెడ్డి మండలంలోని ఇస్మాయిల్‌ఖాన్‌పేట, గౌడిచర్ల, హనుమాన్‌నగర్, దాసుగడ్డతండా కంది మండలంలోని బ్యాతోల్, ఆరుట్ల, చిద్రుప్ప, బేగంపేట, ఎర్దనూర్ హత్నూర మండలంలోని పల్పనూర్, గుండ్లమాచనూర్ గ్రామాల మీదుగా మంజీరలో కలుస్తుంది. పటాన్‌చెరు, పాశమైలారం, జిన్నారం, గడ్డపోతారం, ఖాజీపల్లి, ఐడీఏ బొల్లారం, బండ్లగూడ, హత్నూర ఇండస్ట్రియల్ ఏరియాలో ఉన్న 17 చెరువుల్లోకి పరిశ్రమల నుంచి వెలువడే శుద్ధి చేయని వ్యర్థాలు విడుదల చేస్తున్నారు. నిత్యం పరిశ్రమల వ్యర్థాలను యద్దేచ్ఛగా వదులుతుండటంతో ఉసికవాగు నుంచి నక్కవాగులో కలుస్తున్నాయి. ఒక్కప్పుడు నక్కవాగుకు ఇరువైపుల బోర్లు, బావులు తవ్వి పంటలు పండించుకునేది. పారిశ్రామిక వ్యర్థాల వల్ల నక్కవాగు నిత్యం రసాయనాలతో కూడిన వ్యర్థ జలాలతో నిండిపోయి నురగలు కక్కుతుంది. పారిశ్రామిక జలాలను శుద్ధి చేయకుండానే విడుదల చేయడంతో అవి నక్కవాగు నుంచి మంజీరలో కలుస్తున్నాయి.

**15 కిలో మీటర్ల పరిధిలో భూగర్భ జలాలు కలుషితం**

వందలాది ఫార్మా, బల్క్‌డ్రగ్స్, పెట్రో పరిశ్రమల వ్యర్థాలను ఇష్టానుసారంగా విడుదల చేయడంతో నక్కవాగు, అనేక చెరువులన్నీ కాలుష్యమయంగా మారాయి. వ్యర్థ రసాయనాలు, విషపూరిత జలాలు భూమి పొరల్లో చేరడంతో నక్కవాగుకు ఇరువైపులా 15 కిలో మీటర్ల మేర భూగర్భ జలాలు కలుషితమయ్యాయి. బోరు నీరు ఘాటైన కెమికల్ వాసన వస్తాయి. రంగు మారి నీళ్లు వస్తుండటంతో ఏ పంటలూ పండించవద్దని వ్యవసాయ నిపుణులు సూచించడంతో వరి, ఇతర ఆహార ధాన్యాల సాగునే బంద్ అయింది. 17 చెరువుల్లో మత్స్యకారులు చేపలు పెంచుకుని జీవనాధారం పొందేవారు. ఇటీవల వరుసబెట్టి చిట్కూల్, ఇతర చెరువుల్లో వర్థాల వల్ల చేపలు చనిపోయాయి. దాంతో వేలాది కులంబాలకు ఉపాధిలేకుండా పోయింది. భూగర్భ జలాలు కలుషితం కావడంతో పచ్చిగడ్డి తినే పాడి గేదెలు, పశు వులు అనారోగ్యం పాలవుతున్నాయి. ఇటీవల చెరువుల్లోని నీరు తాగి పటాన్‌చెరు ఏరియాలో 20 పాడి గేదెలు మరణించాయి. దాంతో పాల ఉత్పత్తి కూడా దెబ్బతినిపోయింది.

**యజమానుల లాభాపేక్ష..**

రసాయన, బల్క్ డ్రగ్ పరిశ్రమలు, ఫార్మా, పెట్రో కెమికల్, రంగుల అద్దకం పరిశ్రమల నుంచి వెలువడే వ్యర్థాలను శుద్ధి చేసి వదిలేందుకు పటాన్‌చెరు ఎన్విరోటెక్ లిమిటెడ్ (పీఈటీఎల్) ఆధ్వర్యంలో కాలుష్య వ్యర్థాల శుద్ధీకరణ ప్లాంట్ ఏర్పాటు చేశారు. పీఈటీఎల్ పనితీరు సరిగ్గా లేకపోవడంతో పటాన్‌చెరు నుంచి మూసీ పక్కన ఉన్న అంబర్‌పేట ట్రీట్‌మెంట్ ప్లాంట్ వరకు పైప్‌లైన్ వేసి రసాయన వ్యర్థాలను తరలించాలి. అయితే పరిశ్రమల్లో ఉంటే ట్రీట్‌మెంట్ ప్లాంట్‌లో 50 శాతం శుద్ధి చేయబడాలి. మిగతా 50 శాతం వ్యర్థాలను పీఈటీఎల్‌లో శుద్ధి చేయాలి. ఘన వ్యర్థాలను దుండిగల్ శివారులో ఉన్న రాంకీ వేస్ట్ మేనేజ్‌మెంట్ ప్లాంట్‌కు తరలించాలి. ఇదంతా కూడా ఖర్చుతో కూడిన పని కావడంతో లాభాపేక్షతో స్థానికంగానే వ్యర్థాలను వదులుతున్నారు. ఇప్పటి వరకు పటాన్‌చెరు, జిన్నారం, కంది, సంగారెడ్డి, హత్నూర మండలాల్లోని గ్రామాల్లో భూగర్భ జలాలు, చెరువులు, పర్యావరణం దెబ్బతిన్నది. ఇప్పుడు హైదరాబాద్ జంటనగరాలు, మిషన్ భగీరథ ద్వారా ఉమ్మడి మెదక్, నిజామాబాద్ జిల్లాలకు తాగునీరందించే మంజీర జలాలు సైతం కలుషితం అవుతున్నాయి. స్వచ్ఛమైన తాగునీటి వనరుల్లో రసాయన వ్యర్థాలు వదలకుండా చూడాలని స్థానికులు కోరుతున్నారు.

**తూతూమంత్రంగా తనిఖీలు**

రసాయన వ్యర్థాలతో ఉసికవాగు, నక్కవాగు, చెరువులు, కుంటలు కలుషితమై అదంతా వచ్చి మంజీరలో చేరుతుంది. ఇంతటి ప్రమాదకర పరిస్థితులకు కారణమైన పరిశ్రమలపై మొక్కుబడి చర్యలు తప్ప శాశ్వత పరిష్కారం చూపడంలేదు. కాలుష్య నియంత్రణ మండలి(పీబీసీ) అధికారులు తూతూమంత్రంగానే తనిఖీలు చేస్తున్నారు. ఇరిగేషన్ అధికారులు కూడా తమకేమీ పట్టనట్టు ఉంటున్నారు. నీటి వనరుల కాలుష్యాన్ని తగ్గించడం, ఆ ప్రాంతంలో భూగర్భ జలాల నాణ్యతను పెంచడం కోసం పని చేయాల్సిన అధికారులు కంపెనీల తాయిలాలతో తలూపుతున్నారన్న ఆరోపణలున్నాయి.

## మెదక్ జిల్లాలో ఘోర రోడ్డు ప్రమాదం ఇద్దరు మృతి 11మందికి గాయాలు నలుగురి పరిస్థితి విషమం



**అక్షర విజేత, పెద్ద శంకరంపేట్:**

మెదక్ జిల్లా పెద్ద శంకరంపేట్ మండల్ కోలపల్లి వద్ద రోడ్డు ప్రమాదంలో ఇద్దరు ప్రాణాలు కోల్పోయిన ఘటన గురువారం తెల్లవారుజామున చోటుచేసుకుంది. వివరాల్లోకి వెళితే విజయనగరం వాసులు ప్రైవేట్ ట్రావెల్స్ బస్సులో శ్రీశైల నుండి తుల్జాపూర్ భవాని మాతను దర్శించుకునేందుకు వెళ్తున్నారు. ఈ క్రమంలోనే పెద్ద శంకరంపేట మండలం కోలపల్లి వద్దకు రాగానే ఆగి ఉన్న ట్రావెల్ బస్సును వెనుక నుండి అతివేగంతో డీసీఎం బలంగా ఢీ కొట్టింది. ఈ ప్రమాదంలో ఇద్దరు మహిళలు అక్కడికక్కడే మృతి చెందారు. నారాయణమ్మ (50) సురాపమ్మ (60) మరో 11 మందికి తీవ్ర గాయాలయ్యాయి సమాచారం అందుకున్న పెద్ద శంకరంపేట ఎస్ఐ శంకర్, సిబ్బంది అక్కడికి చేరుకొని శతఘాతులను చికిత్స నిమిత్తం జోగిపేట్ ప్రభుత్వాసుపత్రికి తరలించారు. అందులో నలుగురి పరిస్థితి అత్యంత విషమంగా ఉన్నట్టు తెలుస్తోంది.

## మృతుడి కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేసిన మ్యాకల కనకయ్య ముదిరాజ్



**అక్షర విజేత గజ్వేల్ :**

సిద్దిపేట జిల్లా మర్కూక్ మండలం పాములపర్తి గ్రామనికి చెందిన జుట్టు లక్ష్మయ్య గత మూడు రోజుల క్రితం అనారోగ్యం తో మృతి చెందడం జరిగింది. విషయం తెలుసుకున్న మార్కుక్ మండల్ బి సి సెల్ అధ్యక్షుడు సిద్దిపేట్ జిల్లా ముదిరాజ్ సంఘం ఉపాధ్యక్షుడు మ్యాకల కనకయ్య ముదిరాజ్ మృతుడి కుటుంబాన్ని పరామర్శించి ఆర్థిక సహాయం అందజేశారు.వారితో పాటు పాములపర్తి బిఆర్ఎస్ గ్రామ శాఖ అధ్యక్షుడు పిట్ల మహేష్, జుట్టు సుధాకర్, చిన్న బోయిని మురళి, కృష్ణ, కొట్టాల మహేష్, గ్రామస్తులు ఉన్నారు.

## పదవ తరగతి విద్యార్థులు ఆత్మస్థైర్యంతో పరీక్షలు రాయండి

**చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం**

**అక్షర విజేత,చొప్పదండి:**



చొప్పదండి నియోజకవర్గం పరిధిలోని పదవ తరగతి విద్యార్థు లు ఆత్మస్థైర్యంతో పరీక్షలు రాసి ఉత్తమ ఫలితాలు సాధించాలని కోరుకుంటున్నట్లు డాక్టర్ మేడిపల్లి సత్యం అక్షర విజేత పత్రిక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ మీ ఉపాధ్యాయులు తల్లిదండ్రులు మీ మీద పెట్టుకున్న నమ్మకాన్ని నిజం చేసి చూపించే సమయం ఇదే అని మీ మీ జ్ఞానాన్ని మీ మీద మీకున్న నమ్మకాన్ని పరీక్షించుకొనే సమయం రానే వచ్చిందని పరీక్షలను రాయడానికి మనోధైర్యంతో ముందడుగు వేయాలని అన్నారు అలాగే ఇన్ని రోజుల కష్టానికి తగిన ఫలితం దక్కబోతుందని మీప్రిపరేషన్ మీద ఎటువంటి అధైర్యానికి లోను కాకుండా ఈ పరీక్షల్లో సాధించబోయే గెలుపు మీరు భవిష్యత్తులో సాధించబోయే ఎన్నో విజయాలకు మొదటి మెట్టు అని పదవ తరగతి విద్యార్థులందరికీ శుభాకాంక్షలు తెలియజేశారు

## బాధిత కుటుంబానికి ఆర్థిక సాయం

**అక్షర విజేత గజ్వేల్:**



జగదేవపూర్ మండలంలోని పలుగు గడ్డ గ్రామానికి చెందిన లింగాల అజయ్ కొన్ని రోజుల క్రితం ఆత్మహత్య చేసుకున్నాడు విషయం తెలుసుకున్న అదే గ్రామానికి చెందిన పలువురు యువకులు,పెద్దలు శుక్రవారం బాధిత కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపి ఓదార్చారు,అనంతరం బాధిత కుటుంబానికి 5,000/- రూపాయలు ఆర్థిక సాయం అందజేశారు.ఈ సందర్భంగా గ్రామ యువకులు మాట్లాడుతూ అజయ్ మృతి చాలా బాధాకరం అనిఅన్నారు.బాధిత కుటుంబానికి ఎప్పుడు అవసరం వచ్చినా ఆ కుటుంబానికి అన్ని విధాలుగా అండగా ఉంటామని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో బాల్ రాజు,లయ్య, రామచంద్రం,నర్సింలు,నారాయణ,కనకయ్య,నాగరాజు,కరుణాకర్,కనకయ్య,నర్సింలు,కరుణాకర్, పర్శరాములు,తదితరులు పాల్గొన్నారు.

# పవన్ కల్యాణ్ కు నిలకడైన రాజకీయ దృక్పథం లేదు : సినీ గ్లామర్ఎంతకాలం?

పవన్ కల్యాణ్ జనసేన పార్టీ స్థాపన నుండి ఇప్పటి వరకు ఒక స్పష్టమైన రాజకీయ దృక్పథం లేకుండా సాగుతోంది. స్పష్ట

మైన సిద్ధాంత పునాదులు లేని ఈ పార్టీ, రాజకీయంగా స్థిరతను సాధించడంలో విఫలమైంది. చిరంజీవి ప్రారంభించిన ప్రజా రాజ్యం పార్టీ 2009 ఎన్నికల్లో విఫలమై, చివరకు కాంగ్రెస్‌లో విలీనమైంది. అయితే, ఆ తరువాత జనసేన పార్టీ జన్మించింది. ఆంధ్రప్రదేశ్ విభజన సమయంలో కోస్తా ఆంధ్రాలో కాపు సామాజిక వర్గంలో పెరిగిన అసంతృప్తి జనసేనకు పునాదిగా మారింది. కానీ 2014 ఎన్నికల్లో పార్టీ పోటీ చేయడానికి ధైర్యం లేక, టీడీపీ-బీజేపీ కూటమికి మద్దతుగా నిలిచింది. దీనివల్ల టీడీపీ కాపు ఓట్లను సమీకరించి గెలుపొందగలిగింది. 2019లో పార్టీ స్వతంత్రంగా పోటీ చేసి ఘోర పరాజయాన్ని మూటగట్టుకుంది.

2024 ఎన్నికల నాటికి పరిస్థితులు మారాయి. జనసేన తిరిగి టీడీపీ, బీజేపీతో చేతులు కలిపి కాపు ప్రభావిత ప్రాంతాల్లో విజయాలు సాధించింది. 21 అసెంబ్లీ, 2 లోక్‌సభ స్థానాల్లో గెలిచిన ఈ పార్టీ, ప్రభుత్వం లో చేరి ఉప ముఖ్యమంత్రి స్థానం, రెండు మంత్రిపదవులు, వివిధ కుల కార్పొరేషన్ల ఛైర్మన్ పదవులను పొందింది. అయితే, 2025 మార్చి 14న జరిగిన పార్టీ



వార్షికోత్సవం ఈ పార్టీ లోతైన సమస్యలను బహిర్గతం చేసింది. కోసం ఉపయోగపడాల్సిన ఈ సభ, అధినేతను పొగిడే వేదికగా మారిపోయింది. పవన్ కల్యాణ్ ప్రసంగంలో దాశరథి, గుంటూరు శేషేంద్ర శర్మ, గద్దర్ వంటి కవులు, విప్లవకారులపై వ్యాఖ్యలు ఉన్నప్పటికీ, పార్టీ భవిష్యత్ లక్ష్యాల గురించి, సామాజిక న్యాయం, కుల గణాంకాలు, ఎన్నికల హద్దుల పునర్విభజన వంటి ప్రస్తుత రాజకీయ సమస్యలపై స్పష్టత లేకపోవడం గమనార్హం.రాష్ట్రంలో తీవ్ర దుర్భిక్షం నెలకొన్న రాయలసీమ గురించి జనసేన నేతలు అసెంబ్లీలో చర్చించలేదు. పార్టీ అధికారంలో ఉన్నప్పటికీ, ప్రజా సమస్యలపై స్పష్టమైన ప్రణాళిక లేకపోవడం ఆశ్చర్యకరం. కోస్తా ఆంధ్ర హార్టీకల్చర్ రైతులకు ఉపాధి హామీ పథకాన్ని వర్తింపజేయాలని కోరుతున్న ఈ పార్టీ, రాయలసీమ నుండి నిర్బంధ వలసలు పెరుగుతున్న సంగతి పట్టించుకోలేదు.

జనసేన ముందున్న ప్రధాన సవాలు స్పష్టమైన రాజకీయ వైఖరి లేకపోవడమే. కుల గణాంకాలపై ఏమీ మాట్లాడని ఈ పార్టీ, వెనుకబడిన వర్గాల మద్దతును పొందడంలో విఫలమవుతుంది. దేశవ్యాప్తంగా దక్షిణ భారతదేశం రాజకీయంగా ప్రాతినిధ్యం కోల్పోయే ప్రమాదంలో ఉన్నా, ఎన్నికల హద్దుల పునర్విభజనపై కూడా ఈ పార్టీ మౌనం పాటిస్తోంది. తమిళనాడు, కేరళ వంటి రాష్ట్రాలు ఈ విషయంపై గట్టి నిరసనలు తెలుపుతున్నా, జనసేనకు మాత్రం ఆసక్తి లేకపోవడం ఆశ్చర్యకరం.

పార్టీ ఆవిర్భావ సమయంలో ప్రతిపాదించిన ఏడు సిద్ధాంతాలలో స్థానిక పరిపాలన వికేంద్రీకరణ అంశం లేకపోవడం రాజకీయ అవగాహన లోపాన్ని సూచిస్తుంది. గ్రామ, పట్టణ పరిపాలన బలోపేతానికి స్పష్టమైన విధానం అవసరం. అంతర్జాతీయ గుర్తింపు కోసం



గ్రామస్థాయిలో మీటింగులు పెట్టడం కన్నా, గట్టిపాటి విధానాలను రూపొందించి అమలు చేయడం అవసరం.వ్యక్తిగత ప్రధాన్యతను మాత్రమే నమ్మే పార్టీలు రాజకీయంగా దీర్ఘకాలం నిలబడలేవు. జనసేన ఓ ప్రామాణిక ప్రత్యామ్నాయ శక్తిగా ఎదగాలంటే, సమగ్ర సిద్ధాంత దృక్పథాన్ని ఏర్పరచుకోవాలి. మతసౌహార్దం, సామాజిక న్యాయం, ప్రాదేశిక అసమానతలను అధిగమించే విధానాలను స్పష్టంగా ప్రకటించాలి. లేనిపక్షంలో, ప్రజా రాజ్యం పార్టీలా జనసేన కూడా రాజకీయంగా చెరిపిపెట్టబడే ప్రమాదం ఉంది.

# నేడు అబ్లాపూర్‌లో శ్రీ వెంకటేశ్వరస్వామి నవమ వార్షికోత్సవం

**శ్రీలక్ష్మి సహిత పద్మావతి వేంకటేశ్వరస్వామి కళ్యాణోత్సవం**
**రానున్న రంగంపేట పీఠాధిపతి శ్రీశ్రీశ్రీ మాధవానంద సరస్వతీ స్వామి**




**అక్షరవిజేత,పాపన్నపేట**

పాపన్నపేట మండల పరిధిలోని అబ్లాపూర్ గ్రామంలో శుక్రవారం శ్రీ వెంకటేశ్వర స్వామి నవమ వార్షికోత్సవ ఉత్సవాలు జరుగుతాయని ఆలయ నిర్వాహకులు నీరడీ నారాయణ తెలిపారు. వార్షికోత్సవం సందర్భంగా శ్రీ లక్ష్మీ సహిత పద్మావతి వెంకటేశ్వర స్వామి, శివపార్వతుల కల్యాణోత్సవం నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. శివ పంచాయుత శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయ వార్షికోత్సవానికి రంగంపేట పీఠాధిపతి శ్రీశ్రీశ్రీ మాధవానంద సరస్వతి స్వామి వస్తున్నట్లు తెలిపారు. భక్తులు పెద్ద సంఖ్యలో హాజరై స్వామి వారిని దర్శించుకొని కృపకు పాత్రులై, అన్న ప్రసాదాలను స్వీకరించి, ఉత్సవకార్యక్రమాలను విజయవంతం చేయాలని ఆలయ నిర్వాహకులు నీరడి నారాయణ విజ్ఞప్తి చేశారు.



## ఆకస్మికంగా మరణించిన వారి కుటుంబాలను పరామర్శించిన బెంద్రం తిరుపతి రెడ్డి



**అక్షర విజేత ఇల్లంతకుంట:**

మండలంలోని దాచారాం గ్రామంలో బంటూనర్సయ్య ఆకస్మికంగా మరణించగా వారి కుటుంబ సభ్యులను పరామర్శించి 50 కేజీల బియ్యం అందించి, ఇల్లంతకుంట గ్రామంలో కాసుపాక పోచయ్య అకస్మాత్తుగా చనిపోగా వారి కుటుంబ సభ్యులను పరామర్శించి 50 కేజీల బియ్యం అందించి, వెల్జీపూర్ గ్రామంలో కోనేటి ఎల్లయ్య ఆకస్మికంగా మరణించిన వారి కుటుంబ సభ్యులను ఓదార్చి 50 కేజీల బియ్యం బస్తాలు బిటిఆర్ ఫౌండేషన్ ద్వారా సహాయాలు అందజేసిన బెంద్రం తిరుపతి రెడ్డి. ఈ సందర్భంగా బిటిఆర్ ఫౌండేషన్ వ్యవస్థాపకులు మాట్లాడతూ పేద ప్రజలకు ఏ కష్టం వచ్చినా ఆపదోచ్చిన మీకు ఎల్లపుడూ మేమూ అండగా వుంటూ సహాయాలు చేస్తుంటామన్నారు.ఈ కార్యక్రమంలో ఫౌండేషన్ సేవా ప్రాతినిధులు బొల్లారం ప్రసన్న, చిట్యాల శ్రీనివాస్, ఎల్లెంకి శ్రీనివాస్, ఉప్పల జీవన్ రెడ్డి, దండవేణి రజనికాంత్, కాసుపాక సురేష్, కాసుపక కిషన్, కాసుపాక దుర్గయ్య , కుమ్మరవేణి మహేందర్, సూదుల కిషన్, గజ్జల శ్రీనివాస్, కేశవేణి భూమెష్, ఉప్పల చంద్రరెడ్డి, రగుడ దేవరాజు,బంటు రవి,గజ్జల భూపతి,బంటు కృష్ణ, గజ్జల రాయమల్లు, బంటు చిట్టిబాబు, మొలిగే బాబు,తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు ఎగ్జామినేషన్ ప్యాడ్స్ వితరణ



**అక్షర విజేత ఇల్లంతకుంట:**

మండలంలోని సోమారంపేట గ్రామంలో శాలివాహన సంఘం మండల ఉపాధ్యక్షుడు మూడపల్లి వంశీ పదవ తరగతి చదువుతున్న విద్యార్థులకు ప్యాడ్స్, పెన్నులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వంశీ మాట్లాడుతూ విద్యార్థులు పదవ తరగతి పరీక్షలలో అత్యుత్తమ ఫలితాలు సాధించాలని ఆకాంక్షించారు. పదిలో సాధించిన మార్కులు ఉన్నత విద్యకు ఎంతో దోహదపడుతాయన్నారు. ఎలాంటి ఒత్తిడికి గురి కాకుండా పరీక్షలు రాయాలన్నారు.

# ఓర్వ లేకనే ఇటుక బట్టీల నుంచి డబ్బులు వసూలు చేస్తున్నట్లు బిజేపి నేతల ఆరోపనలు




**అక్షర విజేత, నిజామాబాద్ ప్రతినిధి**

రూరల్ నియోజకవర్గంలో ఇటుక బట్టీల నుంచి డబ్బులు వసూలు చేస్తున్నట్లు బిజేపి నేతలు చేస్తున్న ఆరోపణలు అవాస్తవమని తాను ఏలాంటి వారినో ప్రజలకు తెలుసని రూరల్ ఎమ్మెల్యే డాక్టర్ భూపతి రెడ్డి కొట్టిపారేశారు. తన రాజకీయ ఎదుగుదలను ఓర్వలేక నే ప్రతిపక్షాలు కుట్రతో తప్పుడు ప్రచారం చేస్తున్నారని అన్నారు. జిల్లా కాంగ్రెస్ కార్యాలయంలో గురువారం ఎమ్మెల్యే భూపతి రెడ్డి విలేఖరులతో మాట్లాడుతు... ప్రాణహిత చేవెళ్ల 21 వ ప్యాకేజీ పనుల్లో డిజైన్ మార్పు ఉండదు అన్నారు. పాత డిజైన్ ప్రకారమే లిఫ్ట్ పనులు జరుగుతాయని స్పష్టం చేశారు. మంచిప్ప చెరువు కట్ట ఒక మీటర్ ఎత్తు పెంచే అవకాశం ఉందని దాని ద్వార సమీప గ్రామాల భవిష్యత్తును పరిగణలోకి తీసుకుని పనులు చేస్తారని అన్నారు. ఎత్తు పెంపు వల్ల గ్రామాలకు ఎలాంటి నష్టం ఉండదు అని తెలిపారు. ప్రాణహిత చేవేళ్ల ప్యాకేజీ పనుల కోసం రూ. 6 వందల కోట్ల తో పనుల కోసం ప్రతిపాదనలు పంపామని త్వరలోనే నిదులు వస్తాయని అన్నారు. తెలంగాణ యూనివర్సిటీ పేరు మార్చబోము అని భూపతి రెడ్డి పేర్కొన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశ పెట్టిన బడ్జెట్ జనరంజకమని ప్రశంసించారు. సీయం రేవంత్ రెడ్డి పాలన సబ్బండ వర్ణాలకు అమోదయోగ్య పాలన అందిస్తున్నారని కితాబిచ్చారు. ఈ విలేఖరుల సమావేశంలో మార్కెట్ కమిటీ ఛైర్మన్ ముప్ప గంగారెడ్డి, డిసిసి డెలిగేట్ శేఖర్ గౌడ్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

# లబ్దిదారులకు సీఎంఆర్ఎఫ్ కింద ఇచ్చే ఆర్థిక సహాయం పెంచాలి




**అక్షర విజేత, నిజామాబాద్ ప్రతినిధి**

లబ్దిదారులకు సీఎంఆర్ఎఫ్ కింద ఇచ్చే ఆర్థిక సహాయం మొత్తాన్ని మరింత పెంచాలని అర్బన్ ఎమ్మెల్యే ఎమ్మెల్యే ధన్ పాల్ సూర్యనారాయణ ప్రభుత్వాన్ని కోరారు. ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో నిర్వహించిన సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా నిజామాబాదు అర్బన్ ఎమ్మెల్యే ధన్ పాల్ సూర్యనారాయణ పాల్గొనడం జరిగింది. ఈ సందర్బంగా ఎమ్మెల్యే మాట్లాడుతు వివిధ కారణాలతో అనారోగ్యంతో బాధపడి చికిత్స చేసుకున్న బాధితులకు సీఎం సహాయ నీది ద్వారా 66 మందికి 18,93,000 రూపాయల విలువ గల చెక్కులు అందించడం జరిగిందన్నారు. ఎటువంటి జాప్యం లేకుండా ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం నుండి అప్లై చేసుకున్న ప్రతి లబ్ధిదారుని దరఖాస్తును సెక్రటరేట్ కి పంపించడం జరుగుతుందని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం బాధితులకు అప్లై చేసుకున్న మొత్తంలో 15శాతం, 20 శాతం మాత్రమే చెల్లిస్తుందని లక్షల్లో ఖర్చు ఉంటే 15వేలు, 20వేలు ఇస్తే సామాన్యులకు చికిత్స ఖర్చు ఆర్థిక భారంగా మారుతుందని అన్నారు. గత ఎమ్మెల్యే హయాంలో సంవత్సరాలు గసిన చెక్కులు రాలేదని ఇప్పుడు అప్లై చేసుకున్న3నెలలో చెక్కులు వచ్చేలా కృషి చేసిన ఎమ్మెల్యే లబ్ధిదారులు అందరు కృతజ్ఞతలు తెలిపి హర్షం వ్యక్తం చేసారు. ఈ కార్యక్రమంలో బిజెపి కార్పొరేటర్లు,మండల అధ్యక్షులు నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులు ఉన్నత లక్ష్యాలను ఏర్పాటు చేసుకోవాలి




**అక్షర విజేత,చొప్పదండి:**

పెరుకపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల పదవ తరగతి విద్యార్థులకు వీడ్కోలు సమావేశం జరిపారు ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయులు మాట్లాడుతువిద్యార్థులు తమకు నచ్చిన కోర్సునుఎంచుకొని అందులో రాణించాలని

తల్లిదండ్రులకు, పాఠశాలకు చదువు నేర్పిన గురువులకు,గ్రామానికి మంచిపేరుతేవాలనిఈ సందర్భంగా మాట్లాడారు.విద్యార్థులనుద్దేశించిఅందరు ఉపాధ్యాయులు మాట్లాడుతూ

భయంవీడండి పేపర్ ఒకటికి రెండుసార్లు చదవండి అర్థంచేసుకొని రాయాలని ఆల్ ది బెస్ట్ అని చెప్పారు

విద్యార్థుల సాంస్కృతిక కార్యక్రమాలు

అందరిని అలరించాయు.అంతకు ముందు ఏక్ భారత్ శ్రేష్ఠ్ భారత్ లో భాగంగా హర్యాణసంస్కృతి సాంప్రదాయాలు ప్రతిబింబించే కార్యక్రమాలు హిందీ మేడమ్ జయలక్ష్మి పర్యవేక్షణలో విద్యార్థినీ విద్యార్థులు చార్టుల రూపములో, డ్యాన్స్ లతో అందరినికట్టి పడేశారు. చివరగా లయన్స్ క్లబ్ధర్మారం 10వ తరగతి విద్యార్థులకు పెన్నులు, ప్యాడ్లు పంపిణీ చేశారు. ఈర్యక్రమంలోప్రధానోపాధ్యాయుల ంపెరుకపల్లి ధర్మారం మండల విద్యాధికారి శ్రీపోతు ప్రభాకర్ సభాధ్యక్షతవహించారు ఉపాధ్యాయబృందం యం. మల్లికార్జున్ టి. శ్రీనివాస్ ,పి. రవీందర్ , ఎ. సరోజాయస్. శోభారాణి

సి. హెచ్. విజయలక్ష్మి విద్యార్థుల తల్లిదండ్రులు, పుర ప్రముఖులుపాల్గొన్నారు

## హరీష్ కుమారుని పుట్టినరోజు సందర్భంగా పాఠశాలకు వాటర్ ప్యూరిఫైయర్ అందజేత



**అక్షర విజేత గజ్వేల్:**

సిద్దిపేట జిల్లా గజ్వేల్ నియోజకవర్గంలోని రిమ్మనగూడ ప్రాథమిక పాఠశాలకు గ్రామ వాస్తవ్యుడైన కామేపల్లి హరీష్ కుమారుని పుట్టినరోజు సందర్భంగా తను చదువుకున్న పాఠశాలకు,విద్యార్థులకు తాగునీటి ఇబ్బందులను దృష్టిలో ఉంచుకొని సుమారు 50 వేల విలువచేసే వాటర్ ప్యూరిఫైయర్ ను పాఠశాలకు అందజేశారు. ఈ సందర్భంగా హరీష్ మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలో చదివిన విద్యార్థులకు మాత్రమే అన్ని రకాల సృజనాత్మక నైపుణ్యాలు ఉన్నాయని ఎక్కువగా ప్రభుత్వ ఉద్యోగాలు సాధిస్తున్నారని తెలిపారు. మన ఊరి విద్యార్థులను అన్ని సౌకర్యాలు ఉన్న ప్రభుత్వ పాఠశాలలో చేర్పించాలని విద్యార్థుల తల్లిదండ్రులను కోరారు. విద్యార్థుల మధ్య తన కొడుకు పుట్టినరోజు జరుపుకోవడం చాలా సంతోషంగా ఉందని తెలిపారు. ఈ సందర్భంగా ప్రధాన ఉపాధ్యాయులు నాగభూషణం మాట్లాడుతూ వాటర్ ప్యూరిఫైయర్ అందజేసిన హరీష్ కుటుంబ సభ్యులు సుఖ సంతోషాలతో ఆయురారోగ్యాలతో ఉండాలని అన్నారు. మా పాఠశాల ఉపాధ్యాయుల తరపున హరీష్ కుటుంబ సభ్యులకు కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధాన ఉపాధ్యాయులు నాగభూషణం టీచర్లు భద్రమ్మ , సురేష్, నాగరాణి, ఏఏపిసి చైర్మన్ కృష్ణవేణి మరియు ఎస్ఎంసీయూ అధ్యక్షుడు రవికుమార్ , విద్యార్థులు పాల్గొన్నారు.

## గ్రామాల అభివృద్ధి, సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వ ధ్యేయం

**మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు త్రిపురం అంజన్ రెడ్డి**



**అక్షర విజేత గరిడేపల్లి**

గ్రామాల అభివృద్ధి,సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వ ధ్యేయమని మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు త్రిపురం అంజన్ రెడ్డి అన్నారు.గురువారం సూర్యాపేట జిల్లా గరిడేపల్లి మండలం కీతవారిగూడెం గ్రామంలో ఎన్ఆర్ఈజీఎస్ నిధులతో ఇరవై లక్షల రూపాయల సీసీ రోడ్లకు శంకుస్థాపన చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి సహకారంతో మండలం అన్ని రంగాలలో ముందుంటుందని,పదవులు లేకున్నా ప్రజా శ్రేయస్సు ధ్యేయంగా సంక్షేమమే లక్ష్యంగా ప్రజా పాలనలో మండల అభివృద్ధికి కృషి జరుగుతుందన్నారు. గత టిఆర్ఎస్ ప్రభుత్వం పది సంవత్సరాల కాలంలో అభివృద్ధిలో ఎక్కడ వేసిన గొంగళి అక్కడే ఉందన్నారు. ప్రతి గ్రామంలో బీటీ,సిసి రోడ్లు, డ్రైనేజీ వ్యవస్థ క్లియర్ చేయడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో మండల వర్కింగ్ ప్రెసిడెంట్ గుండు రామంజిగౌడ్,రాయినిగూడెం పిఎసిఎస్ చైర్మన్ జుట్టుకొండ సత్యనారాయణ,మాజీ ఎంపీటీసీలు షేక్ మున్నిషా చాంద్ మియా,బాల్తూరి సందీప్,పాకాల పరమేష్, నాయకులు కీత సోమయ్య, షేక్ మీరా,పెండెం ముత్యాల గౌడ్,నర్సింగ్ వెంకటేశ్వర్లు, సాగి నరసింహారావు,భానోత్ వెంకటేశ్వర్లు,బొల్లపల్లి సైదులు, సాంబయ్య,వెంకన్న,బండారు అంజయ్య,సైదులు,టి. కృష్ణమూర్తి,బొమ్మకంటి వెంకయ్య,గుండు సైదులు, వరికుప్పల శ్రీను,నర్సింగ్ వెంకన్న,నాగుల్ మీరా, తదితరులు పాల్గొన్నారు.

## కెసిఆర్‌కు కనువిప్పు కలగాలని నాచగిరి క్షేత్రంలో డిసిసి అధ్యక్షులు నర్సారెడ్డి ప్రత్యేక పూజలు



**అక్షర విజేత గజ్వేల్ :**

గజ్వేల్ స్థానిక ఎమ్మెల్యే కెసిఆర్ గజ్వేల్ ప్రజలకు అందుబాటులోకి రావాలని ప్రార్థిస్తూ గురువారం రోజు జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు, గజ్వేల్ మాజీ ఎమ్మెల్యే తూ%శీ%కుంట నర్సారెడ్డి నాచగిరి శ్రీ లక్ష్మీ నరసింహ క్షేత్రంలో ప్రత్యేక పూజలు చేశారు.కెసిఆర్ కు కనువిప్పు కలిగించాలని ప్రార్థిస్తూ సిద్దిపేట కలెక్టరేట్ నుండి గవర్నర్ నివాసం ఉండే రాజ్ భవన్ వరకు చేపట్టిన పాదయాత్ర విజయవంతం కావాలని నాచగిరి దేవుడికి మొక్కుకున్నారు. ఈ సందర్భంగా గజ్వేల్ మాజీ ఎమ్మెల్యే తూ%శీ%కుంట నర్సారెడ్డి ని ఆలయ అర్చకులు వేద ఆశీర్వచనాలు అందించి స్వామివారి శేష వస్త్రంతో సత్కరించారు.



# పదవ తరగతి పరీక్షల నిర్వహణ కు ఏర్పాట్లు పూర్తి



అక్షర విజేత: చిగురుమామిడి:

చిగురుమామిడి మండలంలో నేటి నుండి ప్రారంభమయ్యే పదవ తరగతి పరీక్షలకు మండలంలోని జెడ్పిహెచ్ఎస్ చిగురుమామిడి పరీక్షా కేంద్రంలో 119 మంది విద్యార్థులు అదేవిధంగా జెడ్పిహెచ్ఎస్ ఇందుర్తి పరీక్షా కేంద్రంలో 137 మంది విద్యార్థులు హాజరవుతారని, పరీక్షకు సంబంధించిన ప్రశ్నపత్రాలు చిగురుమామిడి పోలీస్ స్టేషన్లో భద్రపరిచారని, పరీక్ష ఉదయం 9:30 మధ్యాహ్నం 12:30 వరకు ఉంటుందని విద్యార్థులు ఎలాంటి భయాందోళన చెందకుండా పరీక్ష రాయాలని, విద్యార్థులంతా 9 గంటల వరకు పరీక్ష కేంద్రానికి చేరుకోవాలని మండల విద్యాధికారి చిగురుమామిడి వి. పావని గారు తెలిపారు రెండు సెంటర్లో అన్నీ ఏర్పాట్లు పూర్తి చేశామని పరీక్షలు సజావుగా నడుచుటకు అందరూ సహకరించాలని కోరారు.

# ఆర్ అండ్ ఆర్ కాలనీలో సమస్యలన్నీ త్వరగా పూర్తి చెయ్యాలి

బిజెపి జిల్లా కౌన్సిల్ సభ్యులు చెప్యాల వెంకట్ రెడ్డి



అక్షర విజేత గజ్వేల్ :

గజ్వేల్ లోని ఆర్ అండ్ ఆర్ కాలనీలో నెలకొన్న సమస్యలన్నీ త్వరగా పూర్తి చేయాలని బిజెపి జిల్లా కౌన్సిల్ సభ్యులు చెప్యాల వెంకట్ రెడ్డి కాంగ్రెస్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

ఈ సందర్భంగా వెంకట్ రెడ్డి మాట్లాడుతూ 18 సంవత్సరాల యువకులకు ప్యాకేజీలు రాలేదు అని 65 సంవత్సరాల వృద్ధులకు ప్యాకేజీలు కూడా ఇవ్వలేదు. ఇప్పటికి నాలుగు సంవత్సరాలు పూర్తవుతుంది. ఈ కాంగ్రెస్ ప్రభుత్వం వారికి వెంటనే ఇవ్వాలని భారతీయ జనతా పార్టీ నుంచి కోరుతున్నాం మరియు ప్రతి ఒక్క ఏరియాలో స్మశాన వాటికలు ఏర్పరచాలని యువతకు ఉపాధి అవకాశాలు ప్రజల సౌలభ్యం కు పాలన పరమైన సమస్యలు కూడా పూర్తి చేయగలరని కోరుతున్నాము. పరిశ్రమలు నెలకొల్పి ప్రజలకు ఉపాధి అవకాశాలు కల్పించాలి అని ప్రభుత్వాన్ని కోరుతున్నాం.

# ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షుడు సిపెల్లి నరేష్ ఆధ్వర్యంలో మందకృష్ణకు పాలాభిషేకం



అక్షర విజేత,చొప్పదండి:

చొప్పదండి పట్టణంలో 30 సంవత్సరాల సుదీర్ఘ పోరాట ఫలితం నేడు తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం అసెంబ్లీ సాక్షిగా ఎస్సీ వర్గీకరణకు ఏకగ్రీవ ఆమోదం తెలపడంపై పద్మశ్రీ మందకృష్ణ మాదిగకు గురువారం మండల కేంద్రంలోని అంబేద్కర్ విగ్రహం వద్ద ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షులు బెజ్జంకి అనిల్, చొప్పదండి నియోజకవర్గం ఇంచార్జ్ తడగొండ శంకర్ మాదిగ, రాష్ట్ర నాయకురాలు గజ్జల రాజేశ్వరి మాదిగ, చొప్పదండి ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షులు సిపెల్లి నరేష్ మాదిగ, ఎం ఎస్ పి మండల అధ్యక్షులు చిలుక దేవయ్య మాదిగ, చొప్పదండి మండల కళాకారుల అధ్యక్షులు మేకల అంజయ్య మాదిగ ఆధ్వర్యంలో ఆయన చిత్రపటానికి పాలాభిషేకం చేసి స్వీట్లు పంపిణీ చేశారు.

# బాధిత కుటుంబానికి ఎల్ఓసీ చెక్కు అందజేసిన డీసీసీ అధ్యక్షుడు శ్రీహరి రావు

అక్షరవిజేత మామడ:



మండలం లోని పొన్కల్ గ్రామానికి చెందిన గడ్చంద నర్సయ్య అనే వ్యక్తి ఓ ప్రైవేటు ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నాడు .ఆపరేషన్ నిమిత్తం ముఖ్యమంత్రి సహాయ నిధి నుండి రూ. 1,50,000(లక్షాయాభైవేలు) ఎల్ఓసీ చెక్కును బాధిత కుటుంబానికి కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు కూచాడి శ్రీహరి రావు గారు గురువారం అందజేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకు ఎల్లప్పుడూ అండగా ఉంటుందని అన్నారు. చెక్కు అందజేసేందుకు కృషిచేసిన జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు శ్రీహరి రావు గారికి బాధిత కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు మంగు లింగన్న,కాలగిరి గంగారెడ్డి,కట్కం సుదర్శన్ ,తదితరులున్నారు.

# విద్యార్థి దిశ చాలా కీలకం

**సమయాన్ని వృథా చేయవద్దు సమయం చాలా విలువైంది**

**తల్లిదండ్రులు పడుతున్న కష్టాన్ని విద్యార్థినిలు గుర్తుంచుకొని ఇష్టపడి చదువుకొని ఉన్నతంగా ఎదగాలి**

**సంస్కారము, క్రమశిక్షణ, పెద్దలను గురువులను గౌరవించడం చాలా ముఖ్యం**

**గజ్వేల్ ఇన్స్పెక్టర్ సైదా**



అక్షర విజేత గజ్వేల్ :

తెలంగాణ మోడల్ స్కూల్ గజ్వేల్ విద్యార్థినిలకు మహిళల రక్షణకు ఉన్న చట్టాల గురించి,షీటీమ్ నిర్వహిస్తున్న విధుల గురించి, షీటీమ్ ద్వారా ఎలా రక్షణ పొందొచ్చు అనే అంశాల గురించి, ర్యాగింగ్ ఇవిటీజింగ్, పోక్సో,షీ టీమ్స్,యాంటీ హ్యూమెన్ ట్రాఫికింగ్ సైబర్ నేరాలు,నూతన చట్టాల గురించి గజ్వేల్ ఇన్స్పెక్టర్ సైదా అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా గజ్వేల్ ఇన్స్పెక్టర్ సైదా మాట్లాడుతూ అపరిచిత వ్యక్తుల యొక్క ఫోన్ కాల్స్ మాయ మాటలు నమ్మవద్దు,సోషల్ మీడియాకు ఎంత దూరం ఉంటే భవిష్యత్ అంత మంచిగా ఉంటుంది,మహిళల భద్రతకు ఎల్లవేళలా అందుబాటులో ఉంటాం మహిళల భద్రత మా ముఖ్య బాధ్యత. చదువుకునే సమయములో చెడు అలవాట్లకు బానిస కావొద్దు అన్నారు. ప్రతి ఒక్కరూ చదువుపై దృష్టి పెట్టాలని తెలిపారు. చదువుకోవడం వలన భవిష్యత్తు ఉన్నతంగా ఉంటుందని అన్నారు. పిల్లలను చదివించటానికి తల్లిదండ్రులు చేస్తున్న కష్టాన్ని మనసులో పెట్టుకొని చదువుపై శ్రద్ధ వహించాలని మరియు సామాజిక రుగ్మతల గురించి మరియు చదువుకునే సమయంలో చెడు అలవాట్లకు బానిసలు కావద్దని సూచించారు. విద్యార్థి దిశ చాలా కీలకం ఈ సమయం పోతే మళ్ళీ తిరిగి రాదు సమయం యొక్క విలువ తెలుసుకొని జీవితంలో ముందడుగు అడుగు వేయాలని సూచించారు. ఎట్టి పరిస్థితుల్లో సమయం వృథా చేయవద్దు, ఇతర చెడు అలవాట్లకు బానిస కాకుండా ఒక గోల్ ప్రకారం ముందుకు వెళ్లాలని సూచించారు.

మహిళలను పిల్లలను ఎవరైనా ఇబ్బందులకు గురిచేసిన అవహేళన చేసిన కళాశాల ఆవరణంలో షీటీమ్ ఫిర్యాదుల బాక్స్ ఏర్పాటు చేయడం జరిగింది. ఒక చీటీని అందులో రాసి వేయాలని విద్యార్థినిలకు సూచించారు. లేదంటే డయల్ 100, సిద్దిపేట షీటీమ్ నెంబర్ 8712667434 కాల్ చేసి తెలపాలని సూచించారు. సమాచారం ఇచ్చిన వారి పేర్లు గోప్యంగా ఉంచడం జరుగుతుందన్నారు.

ఈ కార్యక్రమంలో స్కూల్ ప్రిన్సిపల్ వనీసా, మరియు అధ్యాపకులు,గజ్వేల్ షీటీమ్ బృందం శ్రీరాములు -ఏఎస్ఐ, మహిళా కానిస్టేబుల్ లావణ్య, కానిస్టేబుల్ మహేష్, పోలీస్ సిబ్బంది. తదితరులు పాల్గొన్నారు.

# చోడో మొబైల్ చలో మైదాన్

# ఏబీవీపీ క్రీడోత్సవాల బహుమతి ప్రధానోత్సవం




అక్షర విజేత,చొప్పదండి:

అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ ఏబీవీపీ చొప్పదండి శాఖ లో స్వామి వివేకానంద, నేతాజీ సుభాష్ చంద్రబోస్ జయంతులను పురస్కరించుకొని జనవరి 28,29,30 తేదీలలో చొప్పదండి లోని కృష్ణవేణి మైదానంలో క్రీడలు నిర్వహించారు . ఈ క్రీడలలో భాగంగా కోకో కబడ్డీ వాలీబాల్ క్రికెట్ లను నిర్వహించడం జరిగింది. ఇందులో భాగంగా విజేతగా నిలిచిన జట్లులకు బహుమతి ప్రధానోత్సవం నిర్వహించడం జరిగింది.

ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పూసాల విష్ణు ఏబీవీపీ కరీంనగర్ జిల్లా కన్వీనర్, వీణదారి పాఠశాల కరస్పాండెంట్ తిప్పర్తి శ్రీనివాస్ పాల్గొని జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా జిల్లా కన్వీనర్ పూసాల విష్ణు మాట్లాడుతూ చోడో మొబైల్ ఛలో మైదాన్ అంశంతో విద్యార్థులు అంత చదువుల మీద దృష్టి పెడుతూ పూర్తిగా ఆటలకు దూరం అవుతున్నారనీ శారీరక దృఢత్వాన్ని పూర్తిగా కొల్పోతున్నారన్నారు, తద్వారా మానసికంగా అనేక రకాల ఇబ్బందులు పడుతున్నారని మొబైల్స్ లో ఆటలను తగ్గించి మైదానంలో ఆటలు ఆడాలని స్వామి వివేకానంద స్ఫూర్తిగా తీసుకొని మనమంతా దేశాభివృద్ధిలో ముందుకు సాగాలని అబ్దుల్ కలాం కలలు కలండి సహకారం చేసుకోండి అన్న మాటలు గుర్తు చేస్తూ మన లక్ష్యాలను అధిరోహిస్తూ దేశాన్ని మరింత ముందుకు నడిపించే బాధ్యత యువకుల పైనే ఉందని సందర్భంగా వారు గుర్తు చేశారు. అలాగే యువత నేడు బాధ్యత రహితంగా వ్యవహరిస్తూ ఎంజాయ్మెంట్ అనే నెపంతో డ్రగ్స్ గంజాయి మత్తుమాదకద్రవ్యాలకు అలవాటు పడుతూ జీవితాలను నాశనం చేసుకుంటున్నారని తెలిపారు. బట్టి విద్యార్థులు యువత అంతా మైదానం లో క్రీడలు ఆడితే మత్తుమాదకద్రవ్యాలను అవగాహన కలిగి ఉంటారని ఏబీవీపీ ప్రారంభమైనప్పటినుండి స్వామి వివేకానంద, నేతాజీలను ఆదర్శంగా తీసుకొని యువత అంతా ఏకతాటిపై తీసుకువచ్చే విధంగా ప్రతి సంవత్సరం క్రీడలను నిర్వహిస్తున్నారు వీటిని వినియోగించుకుంటూ యువత మరింత ముందుకు వెళ్లి రాష్ట్ర జాతీయ స్థాయిలలో క్రీడలను ఆడాలని వారు పిలుపునిచ్చారు. అనంతరం విజేతగా నిలిచిన క్రీడాకారులకు బహుమతి ప్రధానం చేశారు ఈ కార్యక్రమంలో సహకరించిన ఆయా పాఠశాలల పిఈటిలను సత్కరించారు.

ఈ కార్యక్రమంలోనగర కార్యదర్శి భీమనాతిని వరుణ్ , జిల్లా ఎస్ ఎఫ్ డి కన్వీనర్ మునగంటి రాజు, స్పోర్ట్స్ కన్వీనర్ జెట్టి సిద్ధార్థ , టౌన్ ఎస్ ఎఫ్ డి కన్వీనర్ మునిగంటి వెంకటేష్ , అజయ్ , వెంకటేష్, శ్రీహరి, వికాస్, సాయి,తదితరులు పాల్గొన్నారు .

# కల్యాణలక్ష్మి, షాదీ ముబారక్ చెక్కుల మొత్తాన్ని పెంచడంతో పాటు తులం బంగారం కూడా ఇవ్వాలి




అక్షర విజేత, నిజామాబాద్ ప్రతినిధి

కల్యాణలక్ష్మి, షాదీ ముబారక్ చెక్కుల మొత్తాన్ని పెంచడంతో పాటు తులం బంగారం కూడా ఇవ్వాలని అర్బన్ ఎమ్మెల్యే ధన్ పాల్ సూర్యనారాయణ గుప్తా ప్రభుత్వాన్ని కోరారు. గురువారం రాజీవ్ గాంధీ ఆడిటోరియం లో ఏర్పాటు చేసిన కల్యాణలక్ష్మి, షాదిముభారక్ చెక్కుల పంపిణీ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా అర్బన్ ఎమ్మెల్యే ధన్ పాల్ సూర్యనారాయణ గుప్తా హాజరై లబిధదారులకు చెక్కులు అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ పేద, మధ్యతరగతి కుటుంబాలకు ఆడబిడ్డ పెళ్లి భారం కాకుండా రాష్ట్ర ప్రభుత్వం ఆర్థిక సహాయం కింద లక్షనూట పదహారు రూపాయలు అందించడం సంతోషంగా ఉందని అన్నారు. కానీ కాంగ్రెస్ ప్రభుత్వం కల్యాణలక్ష్మి, షాదీ ముబారక్ కింద అందించే నగదు మొత్తాన్ని పెంచడంతో పాటు ఇచ్చిన హామీ మేరకు తులం బంగారం కూడా ఇవ్వాలని, సంవత్సరం కాలం గడుస్తున్నా తులం బంగారానికి మోక్షం కలుగలేదని ఏద్దేవా చేసారు. చెక్కుల జారీ విషయంలో కూడా జాప్యం జరుగుతుందని మిత్తికి తెచ్చిన డబ్బులకు సగం వడ్డీయే అయితే ప్రయోజనం ఉండదు అని అప్పై చేసుకున్న రెండు నెలల కాలవ్యవధిలో చెక్కులు విడుదల చేయాలనీ ప్రభుత్వానికి అసెంబ్లీలో విజ్ఞప్తి చేస్తన్నారు. అనంతరం సౌత్, నార్త్ జోన్లకు చెందిన 565 మంది లబ్దిదారులకు 5,65,65,540/- విలువ గల చెక్కులు అందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ సలహాదారులు షబ్బీర్ అలీ , తాజా మాజీ కార్పొరేటర్లు, నాయకులు మహిళలు లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు.



# ఘనంగా శ్రీకాంత్ నాయక్ జన్మదిన వేడుకలు

### జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన అసెంబ్లీ స్పీకర్





**అక్షరవిజేత, వికారాబాద్ ప్రతినిధి**

వికారాబాద్ పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో యూత్ కాంగ్రెస్ వికారాబాద్ నియోజకవర్గ ఉపాధ్యక్షులు శ్రీకాంత్ నాయక్ జన్మదిన వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా శ్రీకాంత్ నాయక్ తో కలిసి స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ కేక్ కట్ చేసి, కేక్ తినిపించి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా శ్రీకాంత్ నాయక్ మాట్లాడుతూ అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ సమక్షంలో జన్మదిన వేడుకలను జరుపుకోవడం చాలా సంతోషంగా ఉంది అని అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ వికారాబాద్ మండలం అధ్యక్షుడు బిల్లపాటి రాజశేఖర్ రెడ్డి, మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ చిగుల్లపల్లి రమేష్ కుమార్, కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ పట్టణ అధ్యక్షుడు బక్క యాదగిరి, కాంగ్రెస్ పార్టీ నాయకులు పి మల్లేశం, ఎం శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రజ్ఞాపూర్ రామాలయంలో కోటి తలంబ్రాల దీక్ష

### మొదటి సారిగా మా రామాలయంకు తలంబ్రాల రాక
### భక్తితో వడ్లను ఓలిచి రామకోటి రామరాజుకు అందజేశారు
### ఎన్ని జన్మల పుణ్యమో అని ఆనందాన్ని వ్యక్తం చేసిన భక్తులు





**అక్షర విజేత గజ్వేల్ :**

భద్రాచల రామయ్య కళ్యాణానికి తెలంగాణ రాష్ట్రం నుండి 250కిలోల గోటి తలంబ్రాలు అందించాలనే సంకల్ప దీక్షతో గ్రామ, గ్రామాన శ్రీకారం చుట్టింది గజ్వేల్ లోని శ్రీరామకోటి భక్త సమాజం ధార్మిక సంస్థ. అందులో భాగంగా గురువారం రోజు సిద్దిపేట జిల్లా ప్రజ్ఞాపూర్ గ్రామంలోని రామాలయం వద్దకు భక్తులు పెద్ద ఎత్తున చేరుకొని గోటితో వడ్లను ఓలిచారు. సంస్థ అధ్యక్షులు రామకోటి రామరాజు వారిచే 3గంటల పాటు రామనామ స్మరణ చేయించి రామనామం గురించి, భద్రాచల గోటి తలంబ్రాల యొక్క పవిత్రత గురించి అందరికీ జెలియజేశారు. భక్తులందరు వడ్లను ఓలిచి అక్కడే రామకోటి రామరాజుకు అందజేశారు. అనంతరం భక్తులు మాట్లాడుతూ మెదటి సారిగా మా రామాలయంకు రావడం మాకు చాలా ఆనందంగా ఉందని ప్రతి సంవత్సరం ఇలాంటి అవకాశం కల్పించాలని భక్తులు రామకోటి రామరాజును కోరారు. మేము భద్రాచలం వెళ్లలేక పోయిన కూడా మేము చేతులతో ఓలిచిన ఈ గోటి తలంబ్రాలు వెళ్లడం ఆనందంగా ఉందని భక్తులు సంతోషాన్ని తెలిపారు.

# ఇంటర్ మూల్యాంకనం కోసం లెక్చరర్లను రిలీవ్ చేయని వారిపై చర్యలు

### జిల్లా ఇంటర్ విద్యాధికారి

**అక్షర విజేత, నిజామాబాద్ ప్రతినిధి :**

ఇంటర్మీడియట్ 2025 మార్చి ఇంటర్ పరీక్షల మూల్యాంకనం సంస్కృతం ప్రారంభమైందని జిల్లా ఇంటర్ విద్య అధికారి తిరుమలపూడి రవికుమార్ తెలియజేశారు. ఈనెల 22వ తేదీ నుండి మొదటి స్పెల్,24 నుండి రెండవ స్పెల్,26నుండి మూడో స్పెల్,28వ తేదీ నుండి నాలుగవ స్పెల్ మూల్యాంకనం ప్రారంభమవుతుందని తెలియజేశారు. 22 వ తేదీన ఇంగ్లీషు,తెలుగు,హిందీ,గణితం,సివిక్స్ సబ్జెక్టు ల మూల్యాంకనం ప్రారంభమవుతుందని. 24వ తేదీ నుండి ఫిజిక్స్,ఎకనామిక్స్,26వ తేదీ నుండి కెమిస్ట్రీ,కామర్స్,28వ తేదీ నుండి హిస్టరీ,బోటనీ,జువాలజీ సబ్జెక్టుల మూల్యాంకనం ప్రారంభమవుతుందని తెలియజేశారు. అన్ని ప్రభుత్వ,ప్రైవేటు,ఎయిడెడ్,సాంఘిక సంక్షేమ,ఇతర గురుకుల కళాశాలలో అధ్యాపకుల విధుల ఆర్డర్ కాపీలను కళాశాల లాగిన్లలో నిక్షిప్తం చేయడం జరిగిందన్నారు. ఆయా కళాశాలల ప్రిన్సిపాల్ లు ఆయా తేదీల వారీగా అధ్యాపకులను రిలీవ్ చేయాలని జిల్లా ఇంటర్ విద్యార్థి ఆదేశించారు. నాట్ అపాయింట్ లిస్టులో ఉన్న అధ్యాపకులను కూడా విధుల్లోకి తీసుకుంటామని డిఐఈవో తెలిపారు. 22వ తేదీ నుండి ప్రారంభమవుతున్న సబ్జెక్ట్ మూల్యాంకనంలో పాల్గొను అధ్యాపకులను శుక్రవారం 21వ తేదీన ప్రిన్సిపాల్ లు రిలీవ్ చేయాలని,22వ తేదీన అధ్యాపకులు మూల్యాంకన కేంద్రంలో రిపోర్టు చేయాలని డిఐఈవో ఆదేశించారు. ప్రైవేట్ యాజమాన్యాలు, కానీ ఇతర ఏ కళాశాలల ప్రిన్సిపాల్ లు అధ్యాపకులను రిలీవ్ చేయనట్టయితే బోర్డు నిబంధనల మేరకు వెంటనే శాఖపరమైన చర్యలు తీసుకుంటామని జిల్లా ఇంటర్ విద్యాధికారి స్పష్టం చేశారు.

# అభివృద్ధి పనులపై అలసత్వం వద్దు

### వేసవి కాలంలో తాగునీటి కొరత ఏర్పడకుండా చర్యలు తీసుకోవాలి
### రివ్యూ సమావేశంలో ప్రభుత్వ సలహాదారు మహమ్మద్ అలీ షబ్బీర్



**అక్షర విజేత, నిజామాబాద్ ప్రతినిధి**

కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలో వచ్చిన తర్వాత నిజామాబాద్ పట్టణ అభివృద్ధికి 400 కోట్ల రూపాయలు ప్రభుత్వం కేటాయించిందని, అభివృద్ధి పనుల్లో అలసత్వం తగదని??నిర్ణీత కాలవ్యవధిలో పనులు పూర్తి చేయాలని ప్రభుత్వ సలహాదారులు మహమ్మద్ అలీ షబ్బీర్ అధికారులను ఆదేశించారు. గురువారం జిల్లా కలెక్టర్ కార్యాలయంలో జరిగిన సమావేశంలో మహమ్మద్ అలీ షబ్బీర్ మాట్లాడుతూ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న ఈ కార్యక్రమంలో నిర్లక్ష్యం వహించిన వారిపై కఠినచర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. నిధులు మంజూరై ఆరునెలలు గడుస్తున్నా పనులు సక్రమంగా జరగడంలేదని ఆగ్రహం వ్యక్తంచేశారు. మంజూరైన పనులు,టెండర్ల వివరాలను అడిగి తెలుసుకున్నారు. నిధుల వివరాలు వాటి పురోగతిని నివేదిక సమర్పించాలని ఆదేశించారు. పనులను త్వరితగతిన పూర్తిచేయాలని ఏవైనా పెండింగ్ బిల్లులు ఉంటే తొందరగా పూర్తి చేసుకోవాలని అధికారులకు ఆదేశించారు. నిర్లక్ష్యం వహించిన సంబంధిత అధికారుల పై తీవ్రమైన చర్యలు ఉంటాయని, గడువులోగా పనులు పూర్తిచేయాలని సూచించారు. ముఖ్యంగా త్రాగునీరు గోదావరి జలాలు అమృత్ 1, అమృత్ 2, పారిశుధ్యం, రోడ్ డ్రైనేజ్ , సెంట్రల్ లైటింగ్ పనులను త్వరగా పూర్తి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో అర్బన్ ఎమ్మెల్యే ధన్ పాల్ సూర్యనారాయణ , జిల్లా కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు, నుడా చైర్మన్ కేశ వేణు, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# సీఎం, స్పీకర్ చరిత్రలో నిలిచిపోతారు

### ఎస్సీ వర్గీకరణ బిల్లును అసెంబ్లీలో ఆమోదించిన సీఎంకు, స్పీకర్ కు క్షీరాభిషేకం




**అక్షరవిజేత, వికారాబాద్ ప్రతినిధి**

తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి, అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ చరిత్రలో నిలిచిపోతారని కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు అర్ధ సుధాకర్ రెడ్డి, ఎస్సీ సెల్ పట్టణ అధ్యక్షుడు బక్క యాదగిరి అన్నారు. గురువారం వికారాబాద్ మున్సిపల్లోని స్థానిక ఎన్టీఆర్ చౌరస్తా కూడలి వద్ద వికారాబాద్ పట్టణ కాంగ్రెస్ ఎస్సీసెల్ అధ్యక్షులు యాదగిరి ఆధ్వర్యంలో ఎస్సీ వర్గీకరణ బిల్లు అసెంబ్లీ లో ఏకగ్రీవంగా ఆమోదం చేసినా సందర్భంగా తెలంగాణ రాష్ట్ర ముఖ్య మంత్రి ఏనుముల రేవంత్ రెడ్డికి, తెలంగాణ రాష్ట్ర శాసన సభాపతి, వికారాబాద్ శాసనసభ్యులు గడ్డం ప్రసాద్ కుమార్ ల చిత్రపటాలకు క్షీరాభిషేకం చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు జంగయ్య, మల్లేశం, నాగేష్, చిగుర్లపల్లి బందయ్య, రెడ్యానాయక్,కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



### ఈటల రాజేందర్‌కు జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన డాక్టర్ కొప్పుల రాజశేఖర్ రెడ్డి



**అక్షరవిజేత, వికారాబాద్ ప్రతినిధి**

మల్కాజిగిరి పార్లమెంట్ సభ్యులు ఈటెల రాజేందర్ కి వికారాబాద్ బిజెపి జిల్లా అధ్యక్షులు డాక్టర్ కొప్పుల రాజశేఖర్ రెడ్డి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. గురువారం వికారాబాద్ జిల్లా బిజెపి పార్టీ అధ్యక్షుడు కొప్పుల రాజశేఖర్ రెడ్డి ఈటల రాజేందర్ ను కలిసి పుష్పగుచ్ఛం అందజేసి, శాలువాతో సన్మానించి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ధార్మిక్ సెల్ కన్వీనర్ మోహన్ రెడ్డి, ధార్మిక్ సెల్ జాయింట్ కన్వీనర్ రాఘవేందర్, బిజెపి సీనియర్ నాయకులు ఎర్రోళ్ల లక్ష్మయ్య, కృష్ణ యాదవ్ , జి శివరాజు, జిల్లా కార్యాలయం కార్యదర్శి ఎం యాదగిరి, రవీందర్, పాండు, నారాయణ , సౌత్ సెంట్రల్ రైల్వే వర్కింగ్ బోర్డ్ అడ్వైజర్ కమిటీ మెంబర్ సుధాకర్ ఆచారి తదితరులు పాల్గొన్నారు.

# ముగిసిన ఇంటర్మీడియట్ ద్వితీయ సంవత్సరం పరీక్షలు

### 438 మంది విద్యార్థుల గైర్హాజర్

**అక్షర విజేత, నిజామాబాద్ ప్రతినిధి :**

ఇంటర్మీడియట్ ద్వితీయ సంవత్సరం పరీక్షలు గురువారం కెమిస్ట్రీ,కామర్స్ పరీక్ష లు ప్రశాంతంగా ముగిసాయి. బుధవారంతో మొదటి సంవత్సరం పరీక్షలు ప్రశాంతంగా ముగియగా గురువారం జరిగిన పరీక్షలో మొత్తం 438 మంది విద్యార్థులు గైర్హాజరయ్యారని జిల్లా ఇంటర్ విద్య అధికారి తిరుమలపుడి రవికుమార్ తెలిపారు. జిల్లాలో మొత్తం 15896 మంది విద్యార్థులకు గాను 15458 విద్యార్థులు పరీక్షలకు హాజరయ్యారని తెలియజేశారు. మొత్తం 97.2 శాతం విద్యార్థులు పరీక్షలు రాయగా ఎలాంటి ఇబ్బందులు లేకుండా పరీక్షలు నిర్వహించామని తెలియజేశారు. ఐతే ఒకేషనల్ బ్రిడ్జి కోర్సు పరీక్షలు 22తో ముగుస్తాయని డిఐఈవో తెలిపారు. జిల్లాలో మొత్తం 57 పరీక్ష కేంద్రాలకు గాను 52 పరీక్ష కేంద్రాలను తనిఖీలు చేశారు. జిల్లా ఇంటర్ విద్య అధికారి రవికుమార్ తో పాటు జిల్లా పరీక్షల నిర్వహణ కమిటీ సభ్యులు, ఫ్లయింగ్, సిట్టింగ్ స్క్వాడ్ లు,హై పవర్ కమిటీ, బల్క్ అధికారి, కస్టోడియన్లు పరీక్ష కేంద్రాలను తనిఖీ చేసి పర్యవేక్షణ చేసారు.

## జిల్లా జడ్జిని కలిసిన పోలీస్ కమిషనర్



అక్షర విజేత, నిజామాబాద్ ప్రతినిధి :

నిజామాబాదు జిల్లా ప్రధాన న్యాయమూర్తి సునీత కుంచాలని పోలీసు కమిషనర్ సాయిచైతన్య మర్యాదపూర్వకంగా కలిసారు. గురువారం జిల్లా కోర్టు కార్యాలయం యందు న్యాయమూర్తి సునీత కుంచాలకు సీపీ సాయి చైతన్య పుష్పగుచ్ఛం అందజేశారు. జిల్లా జడ్జి పోలీస్ కమీషనర్ ని స్వాగతిస్తూ అభినందించారు.

## డిస్ట్రిక్ లీగల్ సెల్ సర్వీసెస్ అథారిటీ మెంబర్‌గా డాక్టర్ కవిత రెడ్డి



అక్షర విజేత, నిజామాబాద్ ప్రతినిధి

ప్రముఖ స్త్రీ వైద్య నిపుణురాలు డాక్టర్ కవిత రెడ్డిని డిస్ట్రిక్ లీగల్ సెల్ సర్వీసెస్ అథారిటీ మెంబర్‌గా ఎంపిక చేశారు. ఎంపిక చేసిన ఉత్తర్వుల కాపీని గురువారం జిల్లా న్యాయమూర్తి సునీత కుంచాల చేతుల మీదుగా డా.కవితారెడ్డి అందుకున్నారు.

## ఆత్మీయ కుటుంబ సభ్యులను పరామర్శించిన జిల్లా వైద్యాధికారి





అక్షరవిజేత,ఏర్గట్ల :

జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ రాజశ్రీ గురువారం రోజున ఏర్గట్ల మండలంలోని తొర్తి గ్రామంలో ఆత్మీయ కుటుంబాలను పరామర్శించారు. ఇటీవలే అనారోగ్యం వల్ల చనిపోయిన కుండ శారద యం. పి .హెచ్. ఏ (ఫిమేల్)అలాగే అదే గ్రామానికీ చెందిన నిజాం కాలేజీ మాజీ ప్రిన్సిపల్ ఉస్మానియా యూనివర్సిటీ ప్రొఫెసర్ నాయుడు అశోక్ సతీమణి సువర్ణ దేవి, గుండెనొప్పితో అకాలమరణం చెందడంతో వారి కుటుంబసభ్యులను పరామర్శించారు, ఈ సందర్భంగా వారి కుటుంబసభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలుపుతూ ధైర్యంగా ఉండాలనీ, మనో ధైర్యాన్ని కల్పించారు.

## నేడు 10వ తరగతి పరీక్షలకు ప్రారంభం

అక్షర విజేత, మోర్తాడ్ :

శుక్రవారం జరగబోయే పదవ తరగతి పరీక్షలకు మోర్తాడ్ మండలంలో 185 మంది బాలురు 163 మంది బాలికలు మొత్తం 348 మంది పరీక్షలకు హాజరవుతున్నట్లు మోర్తాడ్ మండల విద్యాశాఖ అధికారి సమ్మిరెడ్డి గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాల మోర్తాడ్ లో 152 మంది, గవర్నమెంట్ హై స్కూల్ మోర్తాడ్ లో 150 మంది జడ్పిహెచ్ఎస్ పాలెం పాఠశాల లో 46 మంది విద్యార్థులు పరీక్ష రాయబోతున్నారని అన్నారు. అలాగే ఆయా పరీక్ష కేంద్రాలను పరిశీలించి అన్ని సౌకర్యాలు ఉండేలా చూడాలని సి ఎస్ లను డిఓ లను ఆదేశించడం జరిగిందని పరీక్షలకు హాజరవుతున్న విద్యార్థులకు ఎటువంటి ఆందోళన గురికాకుండా పరీక్షలు రాయాలని సూచించారు.

# అర్హులైన వారికే జీజీహెచ్ డైట్ టెండర్ ఇవ్వాలి

### సీపీఐ(ఎం.ఎల్) మాస్ లైన్ (ప్రజాపంథా) డిమాండ్




అక్షర విజేత, నిజామాబాద్ ప్రతినిధి

ప్రభుత్వ జనరల్ ఆసుపత్రి డైట్ టెండర్ ను అర్హులైన వారికే ఇవ్వాలని సీపీఐ (ఎం.ఎల్) మాస్ లైన్ (ప్రజాపంథా) నగర కమిటీ డిమాండ్ చేశారు. గురువారం నగరంలోని కోటగల్లిలో ఎన్.ఆర్ భవన్ లో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా సీపీఐ (ఎం.ఎల్) మాస్ లైన్ నగర కార్యదర్శి ఎం.సుధాకర్ మాట్లాడుతూ ప్రభుత్వ జనరల్ ఆసుపత్రిలో రోగులకు భోజనాన్ని అందించే డైట్ టెండర్ పై గత కొద్దిరోజులుగా వార్తాపత్రికల్లో కథనాలు వస్తున్నాయన్నారు. పాత టెండరుదారుడిపై ఇప్పటికే అనేక ఆరోపణలు ఉన్నాయన్నారు. ఇదివరకు కొనసాగిన ప్రభుత్వ ఆసుపత్రి డైట్ టెండరుదారుడు నాసిరకం భోజనం పెట్టాడని,నిధులను స్వాహా చేశాడని ఆరోపణలు ఉన్నాయన్నారు. అయినా ఎలాంటి విచారణ గాని,నిధుల రికవరీ గాని జరగలేదన్నారు. మళ్లీ పాత టెండర్ దారుడికే అప్పగించాలనుకోవడంలో అధికారుల వైఖరిపై ఉన్నతాధికారులు స్పష్టత నివ్వాలన్నారు. పేషంట్లకు నాసిరకం భోజనం పెట్టడం, తప్పుడు రికార్డులతో ప్రభుత్వ నిధులు దుర్వినియోగం జరగడం ప్రభుత్వ ఆసుపత్రిలో రివాజుగా మారిందన్నారు. ఈ పరిస్థితులను మార్చాలన్నారు. అవినీతి ఆరోపణలు లేని, అర్హులైన వారికే టెండర్ దక్కేలా చూడాలని,రోగులకు నాణ్యమైన భోజనం అందించాలని,ప్రభుత్వ నిధుల దుర్వినియోగాన్ని అరికట్టాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో పార్టీ నగర నాయకులు కే.సంధ్యారాణి,కే.గణేష్,టి.విటల్,అమూల్య, లలిత,గంగాధర్ తదితరులు పాల్గొన్నారు.

# కమిషనర్ కార్యాలయంలో పెండింగ్ ఉన్న కేసులపై సమీక్ష సమావేశం

**పదవ తరగతి పరీక్షల సందర్భంగా పటిష్టమైన బందోబస్తు ఏర్పాటు చేయాలి**
**ఫిర్యాదుదారులతో మర్యాదగా మాట్లాడి వారి సమస్యను పరిష్కరించాలి**
**రాబోవు స్థానిక సంస్థల ఎన్నికల సందర్భంగా ముందస్తు ప్రణాళికలు తయారు చేసుకోవాలి**
**లాంగ్ పెండింగ్ కేసులు త్వరగా డిస్పోజల్ చేయాలి**
**రోడ్డు ప్రమాదాల నివారణ గురించి తగు జాగ్రత్త చర్యలు తీసుకోవాలి**



అక్షర విజేత సిద్ధిపేట

కమిషనర్ మాట్లాడుతూ పదవ తరగతి పరీక్షల సందర్భంగా పటిష్టమైన బందోబస్తు ఏర్పాటు చేయాలి, ఫిర్యాదుదారులతో మర్యాదగా మాట్లాడి వారి సమస్యను పరిష్కరించాలి, రాబోవు స్థానిక సంస్థల ఎన్నికల సందర్భంగా ఎన్ఫోర్స్మెంట్ విధులు నిర్వహించాలి. లాంగ్ పెండింగ్ కేసులు త్వరగా డిస్పోజల్ చేయాలి. రోడ్డు ప్రమాదాల నివారణ గురించి తగు జాగ్రత్త చర్యలు తీసుకోవాలి. 2023, 2024 సంవత్సరంలో పెండింగ్ ఉన్న కేసులలో అన్ని కోణాలుల్లో పరిశోధన చేసి కేసులు ఫైనల్ చేయాలని సూచించారు. దొంగతనాల నివారణ గురించి ప్రత్యేక చర్యలు చేపట్టాలి.

రాత్రి సమయాలలో బ్లూ కోల్ట్స్, పెట్రో కార్ అధికారులు సిబ్బంది నిరంతరంగా విధులు నిర్వహించాలి. డయల్ 100 కాల్ రావాలి వెంటనే రెస్పాండ్ అయి స్వార్థమైనంత త్వరగా సంఘటన స్థలానికి వెళ్లి సమస్యలు పరిష్కరించాలని సూచించారు.డయల్ 100 కాల్స్ పై అలసత్వం వహించవద్దు. నాన్ బేలబుల్ వారెంట్ ఎన్ బి డబ్ల్యూ ఎస్ సాధ్యమైనంత త్వరగా ఎగ్జిక్యూట్ చేయాలని సూచించారు. రోడ్డు ప్రమాదాల గురించి రోడ్ సేఫ్టీ కమిటీసంబంధిత డిపార్ట్మెంట్ అధికారులతో రోడ్డు ప్రమాదాలు జరిగే ప్రదేశాలను సందర్శించి నివారణ చర్యలు తీసుకోవాలని సూచించారు. సి ఈ ఐ ఆర్, పోర్టల్ లో ఫోన్లు పోయినట్టు నమోదైన ఫిర్యాదులలో వెంటనే ఫోన్లు రికవరీ చేయాలని సూచించారు. పెండింగ్ ఉన్న దరఖాస్తులను విచారణ చేసి త్వరగాడిస్పోజల్ చేయాలని సూచించారు.ప్రతిరోజు ఉదయం సాయంత్రం విజబుల్ పోలీస్ సింగ్ విధులు నిర్వహించాలి, యంఓ అపెండర్స్, సస్పెక్ట్లు, కేడీలు, డిసీలు, రౌడీలు,పై నిఘా ఉంచి వారి యొక్క కదలికలను ఎప్పటికప్పుడు గమనిస్తూ ఉండాలని సూచించారు. సీసీటీఎన్ఎస్ లో ఎఫ్ఐఆర్, సిడిఎఫ్, పార్ట్ వన్, పార్ట్ టూ, రిమాండ్ డైరీ, చార్జిషీట్ సీసీ నెంబర్ డాటా ను ఏరోజు కారోజు ఎంట్రీ చేయాలి. ప్రతి అధికారి విధి నిర్వహణలో అలసత్వం వహించవద్దు, విధి నిర్వహణలో అలసత్వం వహించే వారి పై శాఖపరమైన చర్యలు తప్పవని హెచ్చరించారు.ఈ సమావేశం లోఅడిషనల్ డీసీపీ సుభాష్ చంద్రబోస్ ,హుస్నాబాద్ ఏసిపి సతీష్, హుస్నాబాద్ సీఐ శ్రీనివాస్,చేర్యాల సిఐ శ్రీను, ఎస్బి ఇన్స్పెక్టర్ కిరణ్, సిసిఆర్బి ఇన్స్పెక్టర్ రామకృష్ణ, ఏఓ యాదమ్మ, సూపరిండెంట్ మమ్మద్ ఫయాజుద్దీన్, హుస్నాబాద్ డివిజన్ ఎస్ఐలు తదితరులు పాల్గొన్నారు



# మాజీ ఎమ్మెల్యే తూముకుంట నర్సారెడ్డి పాదయాత్రలో పాల్గొన్న మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు



**మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కనకయ్య గౌడ్**
**జిల్లా కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షుడు బబ్బురి మల్లేశం గౌడ్**

అక్షర విజేత గజ్వేల్

గజ్వేల్ మాజీ ఎమ్మెల్యే తూముకుంట నర్సారెడ్డి సిద్దిపేట జిల్లా కలెక్టరేట్ కార్యాలయం నుండి రాజ్ భవన్ వరకు పాదయాత్ర కార్యక్రమం చేపట్టారు. ఈ పాదయాత్ర కార్యక్రమానికి గాను మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కనకయ్య గౌడ్ జిల్లా కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షుడు బబ్బురి మల్లేశం గౌడ్ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున మండల కాంగ్రెస్ నాయకులు నినాదాలతో ర్యాలీలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా మండల పార్టీ అధ్యక్షుడు కనకయ్య గౌడ్ మాట్లాడుతూ గజ్వేల్ ప్రజలు మూడుసార్లు కేసీఆర్ ను ఎమ్మెల్యేగా గెలిపించడం జరిగిందని అన్నారు. రెండుసార్లు ముఖ్యమంత్రి పదవిని అనుభవించి మూడవసారి అధికారం పోగానే కేసీఆర్ ఫామ్ హౌస్ నుంచి బయటకు రాకుండా ఫామ్ హౌస్ లో ఉంటూ కాలక్షేపం చేస్తున్నారని అన్నారు. గెలిపించిన ప్రజల పట్ల అసెంబ్లీ సమావేశాల్లో పాల్గొని సమస్యల పట్ల చర్చించకుండా ఫామ్ హౌస్ లో ఉండడం సరికాదని మండిపడ్డారు. గజ్వేల్ ప్రజలు సమస్యలను విన్నపించుకుందామంటే కనీసం కేటాయించిన క్యాంపు ఆఫీసులో కూడా ఉండకపోవడం దీనమైన పరిస్థితి అని అన్నారు. మాజీ ఎమ్మెల్యే తూముకుంట నర్సారెడ్డి పాదయాత్ర తో అయినా గజ్వేల్ ఎమ్మెల్యే కెసిఆర్ కు కను విప్పు కలిగి ప్రజలకు అందుబాటులో కి రావాలని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల ఉపాధ్యక్షులు ర్యాకం యాదగిరి,పాములపర్తి తాజా మాజీ సర్పంచ్ తిరుమల్ రెడ్డి,మర్కూక్ కాంగ్రెస్ గ్రామ శాఖ అధ్యక్షుడు జితేందర్ రెడ్డి, గోవర్ధన్ రెడ్డి,సింగం వెంకటేష్,రవి,బీసీ సెల్ నాయకులు సత్యనారాయణ,శంకర్ సెట్,క్రాంతి కుమార్,పత్తి నర్సింలు,మండల యువజన కాంగ్రెస్ అధ్యక్షులు శ్యామ్ గౌడ్ తదితర నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# ట్రాఫిక్ సిబ్బందికి కంటి అద్దాలు, వాటర్ బాటిల్స్ ప్రధానం చేసిన పోలీస్ కమీషనర్





అక్షర విజేత, నిజామాబాద్ ప్రతినిధి

నిజామాబాద్ జిల్లాలో ట్రాఫిక్ సిబ్బందికి ప్రతీదినం మండుటెండలో ఎండ తీవ్రతను తట్టుకొని విధులు నిర్వహిస్తూనారన్న ఉద్దేశ్యంతో వారి "కంటికి చలువనిచ్చే కంటి అద్దాలను, కూలింగ్ స్టోరేజీ వాటర్ బాటిల్స్ ను రవీంద్ర ఫార్మసి మెడికల్ ఏజన్సీ వారి సౌజన్యంతో పోలీస్ క్యాంపు కార్యాలయంలో నిజామాబాద్ పోలీస్ కమీషనర్ పి.సాయి చైతన్య, ఐ.పి.యస్. చేతుల మీదుగా సిబ్బందికి ప్రధానం చేశారు. ఈ సందర్భంగా పోలీస్ కమీషనర్ మాట్లాడుతూ అతినీలోహిత కిరణాల వలన జబ్బులువచ్చి అనారోగ్యానికి గురవుతున్న సందర్భంగా వారికి కంటి అద్దాలను అందచేయడం అభినందనీయమని అన్నారు. కళ్లద్దాలను పోలీసు సిబ్బంది ప్రతీ ఒక్కరు తప్పక దరించి చక్కగ సద్వినియోగం పరుచుకోగలరని, వీటి వలన దుమ్ము, దుల్లి కంటికి ఎలాంటి ప్రమాదం కలుగదని, సిబ్బంది ఎప్పటికప్పుడు మంచినీటి బాటిల్స్ ఉపయో గించుకోవాలని, సిబ్బంది ప్రతీఒక్కరు ప్రజలతో మర్యాదతో వ్యవహరించాలని, సిబ్బందికి ఇంకా ఎలాంటి అవసరాలు అవసరాలు ఉన్నా తన దృష్టికి తీసుకురావాలని తెలియజేశారు. ఈ కార్యాక్రమంలో ట్రాఫిక్ ఎ.సి.పి నారాయణ , సి ఐ ప్రసాద్, రవీంద్ర ఫార్మసి అధ్యక్షులు మధు సుధన్, జనరల్ సెక్రటరీ సుధాకర్, ట్రేజరర్ సాయిలు, ట్రాఫిక్ ఎస్ఐ లు, ట్రాఫిక్ సిబ్బంది పాల్గొన్నారు.

# ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఆధ్వర్యంలో వికసిత్ భారత్ యూత్ పార్లమెంట్ ఫెస్టివల్ నోడల్ జిల్లా స్థాయి పోటీలు





అక్షర విజేత సిద్దిపేట

కేంద్ర ప్రభుత్వ యువజన సర్వీసుల, క్రీడల మంత్రిత్వ శాఖ ఆధ్వర్యంలో వికసిత యూత్ పార్లమెంట్ ఫెస్టివల్ రెండు రోజుల ఉత్సవాలు గురువారం రోజు ప్రభుత్వ డిగ్రీ కళాశాల సిద్దిపేటలో ప్రారంభం అయ్యాయి. ఈ కార్యక్రమాలను నెహ్రూ యువ కేంద్ర మరియు కళాశాల సంయుక్త ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి కళాశాల ప్రిన్సిపల్ మరియు నోడల్ ఆఫీసర్ డాక్టర్ జి సునీత సభ అధ్యక్షత వహించగా మల్లన్న సాగర్ డిప్యూటీ ఇంజనీర్ సిహెచ్ శ్రీనివాసరావు ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఎన్. వై. కె. సిద్దిపేట జిల్లా యువజన అధికారి ఏం.రంజిత్ రెడ్డి పాల్గొన్నారు.

వికసిత్ భారత్ యూత్ పార్లమెంట్ కార్యక్రమం లో భాగంగా ఉస్మానియా యూనివర్సిటీ పరిధిలో సిద్దిపేట జిల్లాను నోడల్ జిల్లాగా ఎంపిక చేశారు. ఈ జిల్లా పరిధిలోకి,సిద్దిపేట, మేడ్చల్ మల్కాజిగిరి మరియు జనగామ జిల్లాలు వస్తాయి భారతీయ యూత్ పార్లమెంట్ లో భాగంగా యువతయొక్క అభిప్రాయాన్ని దేశ నిర్మాణంలో ఉపయోగించుకోవాల ని ఉద్దేశం కొద్దీ వీడియో సందేశాన్ని విద్యార్థుల నుంచి ఆహ్వానించడం జరిగింది. ఇలా సిద్దిపేట నోడల్ జిల్లా పరిధిలో దాదాపు 800 ల యువతి యువకులు వీడియో అప్లోడింగ్ కార్యక్రమం లో పాల్గొన్నారు.

150 మందిని స్క్రీనింగ్ చేసి జిల్లా స్థాయికి ఎంపిక చేయడం జరిగింది. ఎంపిక చేసిన వారిని గురువారం రోజు జరిగిన వికసిత్ భారత్ యూత్ పార్లమెంట్ జిల్లా కార్యక్రమానికి ఆహ్వానించడం జరిగింది. జిల్లాస్థాయిలో జరిగిన ఈ కార్యక్రమానికి 'వన్ నేషన్ వన్ ఎలక్షన్' అనే అంశం పైన విద్యార్థులు మాట్లాడుతారు. వీరి నుండి పది మందిని ఎంపిక చేసి రాష్ట్ర స్థాయికి పంపిస్తారు అని కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ జి సునీత పేర్కొన్నారు విద్యార్థుల్ని స్క్రీనింగ్ చేయడానికి వివిధ రంగాలలో నిష్ణాతులైన న్యాయ నిర్ణీతలను ఎంపిక చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా కోర్డినేటర్ డా. ఎం. శ్రద్ధానందం, పరీక్షల మీయంత్రణ అధికారి డా. జి.సుదర్శనం, ఐ క్యూ ఏ. సి కొర్డినేటర్ మధుసూదన్, ఎన్. ఎస్ ఎస్ ప్రోగ్రాం అధికారులు, సామజిక శాస్త్రాల అధ్యాపకులు పాల్గొన్నారు.

# జోరుగా మల్లారెడ్డి విశ్వవిద్యాపీట్ "ఏకత్వ 2025" వార్షికోత్సవలు



అక్షర విజేత, కుత్బుల్లాపూర్

కుత్బుల్లాపూర్ నియోజకవర్గం 129 – సూరారం డివిజన్ సూరారంలోని మల్లారెడ్డి విశ్వవిద్యాపీట్ ఆధ్వర్యంలో నిర్వహించిన "ఏకత్వ 2025" వార్షికోత్సవ వేడుకల కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా బిఆర్ఎస్ పార్టీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్, మల్లారెడ్డి కళాశాలల అధినేత, ఎమ్మెల్యే మల్లారెడ్డి, అర్జున్ రెడ్డి ఫేమ్, సినీ హీరో విజయ్ దేవరకొండ హాజరయ్యారు. ఈ సంధర్భంగా నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు ఆహూతులను ఎంతగానో అలరించాయి. అనంతరం బిఆర్ఎస్ పార్టీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ తో పాటుగా ఇతర ముఖ్య అతిథులు మాట్లాడుతూ. పట్టుదల, స్వయంకృషితో ఎదిగిన మల్లారెడ్డి నేటి యువతరానికి ఎంతో ఆదర్శమని, విద్యార్థులు విద్యతోపాటు ఇతర రంగాలలో రాణించేలా వారిని ప్రోత్సహిస్తున్న మల్లారెడ్డి విశ్వ విద్యాపీట్ సంస్థకు మా అభినందనలు. విద్యార్థులు కష్టపడి చదివి కన్న తల్లిదండ్రులకు, పుట్టిన ప్రాంతానికి మంచి పేరు తేవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో మల్లారెడ్డి హెల్త్ సిటీ చైర్మన్, వైస్ చైర్మన్ ప్రీతి రెడ్డి, సూరారం డివిజన్ కార్పొరేటర్ మంత్రి సత్యనారాయణ, మాజీ కార్పొరేటర్ సురేష్ రెడ్డి, మేడ్చల్ జిల్లా ఫిషరీస్ కో ఆపరేటివ్ చైర్మన్ మన్నె రాజు, సీనియర్ నాయకులు గుబ్బల లక్ష్మీ నారాయణ తదితరులు పాల్గొన్నారు.



# ఎల్.ఆర్.ఎస్ దరఖాస్తుదారులు 25 శాతం రాయితీ పొందాలి

-మండల పంచాయతీ అధికారి శివ చరణ్




అక్షరవిజేత,ఏర్గట్ల :

ఎ.ఆర్.ఎస్ 2020పథకంలో ఇళ్ల స్థలాల క్రమబద్ధీకరణలో భాగంగా ఇదివరకు దరఖాస్తు చేసుకున్న దరఖాస్తుదారులు ఏర్గట్ల మండలంలోని అన్ని గ్రామ పంచాయతీలలో మార్చి 31 లోపు దగ్గరలోని మీ సేవా కేంద్రాల్లో ఫీజు చెల్లించి 25శాతం రాయితీ తగ్గింపు పొందవలసిందిగా మండల పంచాయితీ అధికారి శివ చరణ్ ఒక ప్రకటనలో తెలిపారు.

# టీజీవోస్ డైరీ క్యాలెండర్ ఆవిష్కరణ



అక్షర విజేత, నిజామాబాద్ ప్రతినిధి :

తెలంగాణ గెజిటెడ్ అధికారుల అసోసియేషన్ నిజామాబాద్ జిల్లా డైరీ, నూతన సంవత్సర క్యాలెండర్ ను ప్రభుత్వ సలహాదారు మహమ్మద్ అలీ షబ్బీర్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా షబ్బీర్ ఆలీ మాట్లాడుతూ జిల్లా అధికారులు విధి నిర్వహణలో సమర్దవంతంగా పనిచేసి జిల్లాకు మంచి పేరు తీసుకురావాలని ప్రభుత్వ పథకాలు ప్రజల్లో తీసుకువెళ్లి అర్హులకు పథకాలు చేరే లా కృషి చేయాలని సూచించారు. టీజీవో సంబంధించిన చాలా సమస్యలు గత ప్రభుత్వంలో పెండింగ్ లోఉన్నాయి ఆర్థికపరమైన బిల్లులు ఇప్పటి వరకే కొన్ని పరిష్కారం చేసామని, మిగిలిన సమస్యలు కూడా విడతల వారీగా పరిష్కరిస్తాం అన్నారు. ఈ కార్యక్రమంలో అర్బన్ ఎమ్మెల్యే ధన్ పాల్ సూర్యనారాయణ. జిల్లా కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు, నుడా చైర్మన్ కేశవేణు, టీజీవో రాష్ట్ర కార్యవర్గం, జిల్లా కార్యవర్గం సభ్యులు, కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ఎస్సీ వర్గీకరణ ఏకగ్రీవ తీర్మానానికి హర్షం వ్యక్తం చేసిన చొప్పదండికాంగ్రెస్ నాయకులు



అక్షర విజేత, చొప్పదండి:

తెలంగాణ రాష్ట్రంలో ప్రజా ప్రభుత్వం ఏర్పడిన తర్వాత అగ్రనేత రాహుల్ గాంధీ ఇచ్చిన మాట ప్రకారం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో ఎస్సీ వర్గీకరణ బిల్లుకు తెలంగాణ శాసన సభ ఏకగ్రీవ తీర్మానం చేసినందుకుగాను హర్షం వ్యక్తం చేస్తూ చొప్పదండి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ కొత్తూరి మహేష్ ఆధ్వర్యంలో చొప్పదండి పట్టణంలోని అంబేద్కర్ విగ్రహనికి పాలాభిషేకం చేసి పూలమాల వేసిన అనంతరం ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి కి,ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క కి,వైద్య ఆరోగ్య శాఖ మంత్రి వర్యులు దామోదర్ రాజనర్సింహకి చొప్పదండి శాసన సభ్యులు డాక్టర్ మేడిపల్లి సత్యం కి పాలాభిషేకం చేసి స్వీట్లు పంపిణీ చేయడం జరిగింది. ఇట్టి కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కోమటిరెడ్డి పద్మాకర్ రెడ్డి, మాజీ మున్సిపల్ చైర్ పర్సన్ గుర్రం నీరజ, మండల కాంగ్రెస్ అధ్యక్షులు ఇప్ప శ్రీనివాస్ రెడ్డి, పట్టణ అధ్యక్షుడు నిజానపురం చందు, ఎస్సీ సెల్ జిల్లా ఉపాధ్యక్షులు కడారి శంకర్ ఎస్సీ సెల్ మండల అధ్యక్షులు చిలుక సంజీవ్, పట్టణ అధ్యక్షులు పాలూరి ప్రసాద్, సొమిడి శ్రీనివాస్, నేరుమట్ల మల్లేశం, తోడేటి డేవిడ్, చిలుముల స్వప్న, ఎలుగు రాజేందర్, కల్లెపెల్లి అజయ్ బాబు,గుండేటి విజయ్,కోలాపూరి శ్రీకాంత్,నల్లాల అఖిల్ మండల నాయకులు,జిల్లా నాయకులు, మాజీ చైర్మన్లు,మాజీ కౌన్సిలర్స్,మాజీ సర్పంచులు, మార్కెట్ డైరెక్టర్లు,కార్యకర్తలు అభిమానులు మహిళ సంఘాలు అధిక సంఖ్య లో పాల్గొన్నారు.

# బీసీ రిజర్వేషన్ బిల్లును తొమ్మిదవ షెడ్యూల్లో చేర్చి చట్ట భద్రత కల్పించాలి

అక్షర విజేత,చొప్పదండి:



బీసీ రిజర్వేషన్ బిల్లును రాజ్యాంగం లోని తొమ్మిదవ షెడ్యూల్లో చేర్చితే చట్టబద్ధంగా రక్షణ ఉంటుందని జిల్లా కాంగ్రెస్ మహిళ ప్రధాన కార్యదర్శి గుంటే స్వరూప ఇకపై బీసీలకు స్థానిక సంస్థలలో సముచిత స్థానం లభిస్తుందని పేర్కొన్నారు బీసీలకు 42 శాతం రిజర్వేషన్ కల్పించినం దుకు బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ కి చొప్పదండి శాసనసభ్యులు డాక్టర్ మేడిపల్లి సత్యం కు జిల్లా మహిళా కాంగ్రెస్ తరపున కృతజ్ఞతలు తెలిపారు.

## ఈటాల రాజేందర్ కు జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన మాజీ కార్పొరేటర్ విజయలక్ష్మి సుబ్బారావు



**అక్షర విజేత, కుత్బుల్లాపూర్**

మల్కాజ్గిరి పార్లమెంటు సభ్యులు ఈటెల రాజేందర్ జన్మదిన సందర్భంగా ఈటెల రాజేందర్ వారి కార్యాలయంలో కలిసి జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన నిజాంపేట్ మాజీ కార్పొరేటర్ విజయలక్ష్మి సుబ్బారావు. అనంతరం మల్కాజిగిరి ఎంపీ ఈటాల రాజేందర్ పుట్టినరోజు పురస్కరించుకొని నిజాంపేట్ మాజీ కార్పొరేటర్ విజయలక్ష్మి సుబ్బారావు ఆధ్వర్యంలో సఫాయి కార్మికులకు మరియు మున్సిపల్ సిబ్బందికి నూతన వస్త్రములను అందించారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బిజెపిని తెలంగాణ రాష్ట్రంలో అధికారంలోకి తీసుకురావడానికి రాజన్న తోడుగా కార్యకర్తలు అందరూ నిలవాలి వారు ఆయురారోగ్యాలతో ప్రజాసేవలో ఉండాలని భగవంతుని ప్రార్థించరు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ సిబ్బందిలు బీజేపీ నాయకులు కాలనీ వాసులు తదితరులు పాల్గొన్నారు



## టెన్త్ క్లాస్ విద్యార్థుల పరీక్ష సామాగ్రి పంపిణీ



**అక్షర విజేత కృష్ణ**

జడ్.పి.హెచ్.ఎస్ ముడుమాల్ పాఠశాలలో పదవ తరగతి విద్యార్థులకు అంజన గార్డెన్ అధినేత శ్యాం ప్రసాద్ రెడ్డి ,లైన్స్ క్లబ్ ఆఫ్ నారాయణపేట, రిటైర్డ్ జిహెచ్ఎం రాఘవేంద్ర విద్యార్థులకు పదవ తరగతి విద్యార్థుల పరీక్ష పాడ్ పెన్నులు స్కేలు ఫైల్స్ అందివ్వడం జరిగింది ఈ కార్యక్రమంలో పాఠశాల జిహెచ్ఎం మరియు ఎంఈఓ శ్రీ నిజాముద్దీన్ సార్ గారు మాట్లాడుతూ పదవ తరగతి విద్యార్థులు అందరూ మంచి ఉత్తీర్ణత సాధించాలని గ్రామం మరియు మండలం పేరు తేవాలని సూచించడం జరిగింది.పి ఆర్ టి ఓ జిల్లా అధ్యక్షులు వై జనార్దన్ రెడ్డి సార్ గారు మాట్లాడుతూ విద్యార్థులు అందరూ మంచి ఉత్తీర్ణత సాధించాలని మరి తల్లిదండ్రులకు పాఠశాలకు మంచి పేరు తేవాలని కోరనైనది మరియు పాఠశాల ఉపాధ్యాయులు బి శ్రీనివాస్ గాయత్రి కురుమయ్య సార్ మాధవి మేడం రమేష్ తిమ్మప్ప కలిముద్దీన్ పాల్గొనడం జరిగింది

## డ్రంక్ అండ్ డ్రైవ్ లో 08 మందికి రూ.13,000/- వేల జరిమానా

**అక్షర విజేత సిద్ధిపేట**

సిద్ధిపేట ట్రాఫిక్ సీఐ ప్రవీణ్ కుమార్, సిబ్బందితో గత కొన్ని రోజుల క్రితం సిద్ధిపేట పట్టణంలో నర్సాపూర్ చౌరస్తా, ఎంపీడీవో ఆఫీస్ చౌరస్తా, చౌరస్తాలలో మరియు రాజీవ్ రహదారిపై వాహనాలు తనిఖీ చేయగా, 08 మంది వ్యక్తులు మద్యం సేవించి వాహనాలు నడుపుతుండగా పట్టుకొని బ్రీత్ ఎనలైజర్ తో తనిఖీ చేయగా మద్యం సేవించి ఉన్నారని రిపోర్టు రాగా గురువారం రోజు సిద్దిపేట స్పెషల్ సెకండ్ క్లాస్ జ్యుడిషియల్ మెజిస్ట్రేట్ కాంతారావు, న్యాయమూర్తి ముందు హాజరుపరచగా విచారణ చేసి 08 మందికి ? 13,000/-వేల రూపాయల జరిమాన విధించారు.ఈ సందర్భంగా ట్రాఫిక్ సిఐ ప్రవీణ్ కుమార్, మాట్లాడుతూ మద్యం సేవించి వాహనాలు నడవదని, మరియు రోడ్డు నిబంధనలు, ట్రాఫిక్ నిబంధనలు పాటించే వాహనాలు నడపాలని, రోడ్డు ప్రమాదాల నివారణ గురించి మాత్రమే ప్రతిరోజు డ్రంక్ అండ్ డ్రైవ్ టెస్ట్ నిర్వహించడం జరుగుతుందన్నారు.

## పదవ తరగతి విద్యార్థిని విద్యార్థులకు పరీక్షా ప్యాడ్లు అందజేత

**అక్షర విజేత,గణపురం:**

గణపురం మండలం గాంధీనగర్ సి. ఎస్. ఐ. హై స్కూల్ పదోతరగతి విద్యార్థులకు పరీక్ష సామాగ్రీ అందజేసిన మొగుళ్ళపల్లి పోలీస్ స్టేషన్ హెడ్ కానిస్టేబుల్ మారేపల్లిప్రభాకర్, ఈ కార్యక్రమం లో స్కూల్ ప్రిన్సిపల్ హన్నా జాన్, స్కూల్ సిబ్బంది శివాజీ, రత్నం బాబు పాల్గొన్నారు, హెడ్ కానిస్టేబుల్ ప్రభాకర్ ను మొగుళ్ళపల్లి ఎస్సై బి అశోక్ అభినందించారు.



# పార్టీ కోసం కష్టపడితే పదవులు అవే వస్తాయి

**కాంగ్రెస్ లో ప్రతి కార్యకర్తకు గుర్తింపు**
**అదనపు జిల్లా పబ్లిక్ ప్రాసిక్యూటర్ ఆత్మ రాములు కు ఘనసన్మానం**
**డీసీసీ ప్రధాన కార్యదర్శి మీసం నాగరాజ్ యాదవ్**





**అక్షర విజేత సిద్ధిపేట**

కాంగ్రెస్ పార్టీలో కష్టపడి పని చేసిన ప్రతి కార్యకర్తకు గుర్తింపు ఉంటుందని ,ఎవరికి ఏ పదవి ఎవరికిఇవ్వాలో అధిష్ఠానానికి తెలుసని డీసీసీ ప్రధాన కార్యదర్శి మీసం నాగరాజ్ యాదవ్ అన్నారు.ఈ సందర్భంగా నూతనంగా నియామకమైన జిల్లా అదనపు పబ్లిక్ ప్రాసిక్యూటర్ సాధుల ఆత్మ రాములు కు జిల్లా కాంగ్రెస్ పార్టీ పక్షాన మీసం నాగరాజ్ యాదవ్ ఆధ్వర్యంలో ఘజమాలతో ఘనంగా సన్మానం చేయడం జరిగింది.ఈ సందర్భంగా మీసం నాగరాజ్ యాదవ్ మాట్లాడుతూ ఆత్మ రాములు కాంగ్రెస్ పార్టీలో క్రియాశీలకంగా పనిచేస్తూ, గతంలో ఎన్ ఎస్ యు ఐ,యూత్ కాంగ్రెస్ ,కాంగ్రెస్ పార్టీలో పనిచేసిరని గుర్తు చేశారు. న్యాయవాదీ వృత్తిలో ఉండీ కాంగ్రెస్ పార్టీ అధికారంలో లేనపుడు కాంగ్రెస్ కార్యకర్తలపై అధికార పార్టీ కేసులు పెడితే వారికీ అండగా ఉండి పలు కేసుల్లో వాదనలు వినిపించి కార్యకర్తలకు ధైర్యాన్నిచ్చారన్నారు. ఆత్మ రాములును పార్టీ అధిష్టానం గుర్తించి ఈ పదవి కట్టబెట్టడాని చూస్తే కష్టపడ్డా ప్రతి కార్యకర్తకు గుర్తింపు వస్తుందన్నదానికి ఇది నిదర్శనం అన్నారు .త్వరలోనే అధిష్టానం అన్ని నామినేటెడ్ పదవులు ఇస్తుందని కష్టపడ్డ ప్రతి కార్యకర్త గుర్తింపు ఇస్తుందని ధీమా వ్యక్తం చేసారు.ఈ కార్యక్రంలో నాయకులూ సాయిబాబా, కొమ్ము ఎల్లయ్య,మందపల్లి సంపత్ ,కోరిమి రాజు,కల్లూరి నర్సయ్య, పొన్నాల రాజు, సాధుల పవన్, చెరియల రామకృష్ణ , సీ హెచ్ కనకయ్య , ఎమ్ డి.గౌస్,కురాటి రాజాం తదితరులు పాల్గొన్నారు

# నూతనంగా ఏర్పాటు చేసిన డిజిటల్ కంప్యూటర్ ల్యాబ్ ను జిల్లా కలెక్టర్ ఎం.మనుచౌదరి





**అక్షర విజేత సిద్ధిపేట**

జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ 6 నెలల క్రితం ఈ స్కూల్ కి వచ్చినప్పుడు టిఎస్ ఐజి డైరెక్టర్ తో మాట్లాడి సేల్స్ ఫోర్సెస్ సంస్థ మరియు నిర్మాన్ ఎన్జిఓ సంస్థ సహకారంతో 20 లక్షల రూపాయలు ఖర్చు చేసి కంప్యూటర్ ల్యాబ్ ఏర్పాటు చేయడం జరిగిందని అన్నారు. మీ పాఠశాలలో ఏర్పాటు చేసిన ఈ క్యాంప్యూటర్ ల్యాబ్ ద్వారా విద్యార్థులు అధికంగా లబ్ది పొందేలా బోధన జరగాలని ఉపాధ్యాయులకు సూచించారు.విద్యార్థులు మీకు వచ్చిన ఈ సదవకాషాన్ని సద్వినియోగం చేసుకోవాలని, మీకు ఉన్న ఇబ్బందులను పక్కన పెట్టి పెద్ద పెద్ద లక్ష్యాలను నిర్దేశించుకొని దాన్ని సాధించేందుకు కృషి చేయాలని, అర్థం కానపుడు ఖచ్చితంగా టీచర్స్ కు ప్రశ్నలు వేసి తెలుసుకోవాలన్నారు.

పరీక్షలలో మార్కులు ముఖ్యం కాదు సబ్జెక్ట్ ను సంపూర్ణంగ అర్థం చేసుకోని నాలెడ్జ్ పెంచుకోవాలన్నారు. మేమంతా కష్టపడడంతోనే ఉన్నత స్థానానికి వచ్చామని, రేపు 10 వ తరగతి పరీక్షలు ప్రారంభమవుతున్నాయి. ఈ పరీక్షలలో అందరు పాసై 10 జీపి సాధించాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖ అధికారి శ్రీనివాస్ రెడ్డి, హుస్నాబాద్ ఆర్డిఓ రామ్మూర్తి, కోహెడ తహసీల్దార్ సురేఖ, ప్లానింగ్ అండ్ ఎంఐఎస్ కో ఆర్డినేటర్ రామస్వామి, ఎంఈఓ పద్మయ్య, పాఠశాల హెచ్ఎం సరళ, తెలంగాణా సోషల్ ఇంపాక్ట్ గ్రూప్ డైరెక్టర్ అర్చన సురేష్, నిర్మాన్, సేల్స్ ఫోర్సెస్ ఆర్గనైజేషన్స్ ప్రతినిధులు కిరణ్మై, మాధురి, పాఠశాల, ఉపాధ్యాయులు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# ఇఫ్తార్ విందులు మతసామరస్యానికి ప్రతీక బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కెటీఆర్



**అక్షర విజేత, కుత్బుల్లాపూర్:**

కుత్బుల్లాపూర్ 129 - సూరారం డివిజన్ షాపూర్ నగర్ ప్రధాన రహదారిలోని ఎం.జె గార్డెన్స్ నందు బిఆర్ఎస్ పార్టీ విప్, ఎమ్మెల్యే కెపి. వివేకానంద్ ఆధ్వర్యంలో నిర్వహించిన "దావత్ - ఇ - ఇఫ్తార్" కార్యక్రమానికి మాజీ మంత్రి, బిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్, ఎమ్మెల్సీ మరియు బిఆర్ఎస్ పార్టీ మేడ్చల్ జిల్లా అధ్యక్షులు శంభీపూర్ రాజు ముఖ్యఅతిథిగా హాజరై ముస్లిం సోదరులకు రంజాన్ పండుగ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా బిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ మాట్లాడుతూ ఇఫ్తార్ విందులు మతసామరస్యానికి ప్రతీక అని అన్నారు. మతాలకతీతంగా ఇతరులు ఇఫ్తార్ విందులో పాల్గొనడం సోదరభావాన్ని పెంచి లౌకిక విలువలను కాపాడుతాయి. ముస్లిం సోదరులు నెలరోజులపాటు అత్యంత కఠిన నియమాలతో ఆ అల్లాను ప్రార్థిస్తారని, అల్లా దయతో ప్రజలంతా సుఖ సంతోషాలతో జీవించాలన్నారు. అనంతరం ముస్లిం సోదరులకు ఖర్జూర తినిపిస్తూ ఉపవాసాన్ని విరమింప చేశారు.ఈ కార్యక్రమంలో పలు డివిజన్ల కార్పొరేటర్లు, డివిజన్ అధ్యక్షులు, ప్రజాప్రతినిధులు, మాజీ ప్రజా ప్రతినిధులు, నియోజకవర్గ నాయకులు, మతపెద్దలు, మైనార్టీ నాయకులు, మైనారిటీ సోదరులు తదితరులు పాల్గొన్నారు.



# ధర్మం, న్యాయం గెలిచింది నీతి నిజాయితీ ముందు కేసు నిలవలేదు



**మంచి చేసే మంచి కోరే వ్యక్తి కి ఎప్పుడు న్యాయం జరుగుతుంది**
**కాంగ్రెస్ ప్రభుత్వం ఒక నేర నీచ చరిత్ర కలిగిన వ్యక్తి తో**
**హరీష్ రావు పెట్టిన కేసు హైకోర్టు లో న్యాయం గెలిచింది**
**హైకోర్టు తీర్పు ను హర్శిస్తున్నాం**
**పార్టీ సీనియర్ నాయకులు మచ్చ వేణుగోపాల్ రెడ్డి**

అక్షర విజేత సిద్ధిపేట

పంజాగుట్ట పోలీస్ స్టేషన్లో మాజీ మంత్రి హరీష్ రావు పై నమోదు అయిన ఫోన్ టాపింగ్ కేసు ను కోర్టు కొట్టి వేయమని తీర్పు ఇవ్వడం హర్షించదగ్గ విషయమని బి ఆర్ ఎస్ నాయకులు మచ్చ వేణుగోపాల్ రెడ్డి అన్నారు. సిద్ధిపేట జిల్లా కేంద్రంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో బి.ఆర్.ఎస్ పట్టణ అధ్యక్షుడు సంపత్ రెడ్డితో కలిసి ఆయన మాట్లాడారు. సిద్దిపేటకు చెందిన కాంగ్రెస్ నాయకుడు ఒక నేర చరిత్ర కలిగిన వ్యక్తి చక్రధర గౌడ్ మాజీ మంత్రి హరీష్ రావు పై మోపిన తప్పుడు కేసును కోర్టు కోట్టి వేయడంతో హరీష్ రావు మచ్చలేని మనిషి అని మరోసారి నిరూపితమైందన్నారు. చక్రధర్ గౌడ్ ను అడ్డం పెట్టుకొని సీ ఎం ఓ ఆఫీస్ ద్వారా కేసు నమోదు చేయించ గలిగారు కానీ హరీష్ రావు నీతి,నిజాయితీ ముందు ఆ కేసు నిలువ లేకపోయిందన్నారు. ఇకనుండి అయినా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మాజీ మంత్రి హరీష్ రావు పై అసత్య ఆరోపణలు చేయడం, అక్రమ కేసులు నమోదు చేయించడం మానుకోవాలన్నారు. ఈ కేసులో ప్రభుత్వం జీవో తీసి న్యాయవాదులను ఏర్పాటు చేసి ప్రజా ధనం, సమయం వృధా చేశారన్నారు.. తమ పార్టీ నాయకులపై కక్ష సాధింపు చర్యలు మానుకొని ప్రజా పాలనపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దృష్టి సారించాలని హితవు పలికారు. ఈ మీడియా సమావేశంలో బి ఆర్ ఎస్ నాయకులు అత్తర్ పటేల్, ఇర్షాద్ హుస్సేన్, మొహిజ్,సయ్యద్, అతిక్, రమేష్, చాంద్ పాషా, శ్రీనివాస్ రెడ్డి పలువురు పాల్గొన్నారు.

## ప్రశ్నించే గొంతుక హరీష్ రావును అణిచివేయలని చూసిన సీఎం రేవంత్ రెడ్డికి ప్రభుత్వానికి హైకోర్టు తీర్పు చెంపపెట్టు లాంటిది !జిల్లా మాజీ జడ్పీ కో ఆప్షన్

అక్షర విజేత ,శివంపేట.



శివంపేట మండల కేంద్రంలో జిల్లా మాజీ జడ్పీ కోఆప్షన్ సభ్యులు మన్సూర్ భాయ్ విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా జిల్లా మాజీ జడ్పి కోఆప్షన్ సభ్యులు మన్సూర్ భాయ్ మాట్లాడుతూ ప్రశ్నించే గొంతుక హరీష్ రావు ను అణిచివేయాలని చూసిన సీఎం రేవంత్ రెడ్డికి ప్రభుత్వానికి హైకోర్టు తీర్పు చెంప పెట్టు లాంటిది అని అన్నారు.ప్రజల కొరకు నిరంతరం పోరాడే నాయకుడిని అణిచివేయలనే కపట బుద్ధి ఇక కట్టి పెట్టు హరీష్ రావుది చిట్టచివరి బొటన వేలు వెంట్రుక కూడా పీకాలేరు అని ఇప్పటికైనా తెలుసుకుంటే బాగుంటది అని రేవంత్ రెడ్డి కి కంటిలో నులుసు లా మారి ప్రతిరోజూ ప్రభుత్వాన్ని అడిగి కడుగుతున్న హరీష్ రావు పై ఈ ప్రభుత్వం సీఎం అక్రమంగా పెట్టించిన ఫోన్ ట్యాపింగ్ కేసు అనేది బోగస్ అని హైకోర్టు తీర్పుతో తేటతెల్లం అయ్యింది అని అన్నారు.ఉద్యమకారుడు ప్రజా నాయకుడు హరీష్ రావు ను ఎంత అణిచివేయాలని చూస్తే, ఆయన అంత ఎత్తుకు ఎదుగుతారు తప్పు, ప్రజల కోసం పోరాటం చేయడంలో రాజీ పడరు. మీ పిట్ట బెదిరింపులకు, అక్రమ కేసుకు అస్సలు భయపడరుహరీష్ రావు మీకు ప్రజాక్షేత్రంలో గోరి కట్టుడు ఖాయం అని జిల్లా మాజీ జడ్పి కో ఆప్షన్ సభ్యులు మన్సూర్ భాయ్ అన్నారు.

# పది పరీక్షలకు పకడ్బందీ ఏర్పాట్లు

**నేటి నుంచి పరీక్షలు ప్రారంభం.**
**జిల్లా వ్యాప్తంగా 141 పరీక్ష కేంద్రాలు**

అక్షర విజేత,నిజామాబాద్ ప్రతినిధి :

జిల్లా వ్యాప్తంగా శుక్రవారం నుంచి పదవ తరగతి పరీక్షలు ప్రారంభం కానున్నాయి. ఈనెల 21 నుంచి ఏప్రిల్ 4వ తేదీ వరకు పరీక్షలు జరగనున్నాయి. జిల్లా యంత్రాంగం పదో తరగతి పరీక్షల పకడ్బందీ ఏర్పాట్లు చేసింది. జిల్లావ్యాప్తంగా 141 పరీక్ష కేంద్రాలను విద్యార్థుల కోసం ఏర్పాటు చేసింది. ఉదయం 9:30 నుంచి మధ్యాహ్నం 12:30 గంటల వరకు పరీక్షలు జరుగనున్నాయి. జిల్లా వ్యాప్తంగా 22915

విద్యార్థులు పరీక్షలకు హాజరు కానున్నారు. వీరిలో 11418 బాలురు, 11239 బాలికలు ఉన్నారు. పదవ తరగతి పరీక్షలను జిల్లావ్యాప్తంగా పకడ్బందీగా నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేశామని జిల్లా విద్యాశాఖ అధికారి పార్శి అశోక్ తెలిపారు. పరీక్షల్లో భాగంగా ప్రతి పరీక్ష కేంద్రం వద్ద 144 సెక్షన్ విధించడం జరిగిందన్నారు. మాస్ కాపీయింగ్ జరగకుండా ప్రత్యేక నిఘాను ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. హాల్ టికెట్లు రానివారు %ఙఙ.జంవ% తెలంగాణ. %+శీజ. ×అ ఖవఎ ంఙవ% లో అందుబాటులో ఉన్నాయని విద్యార్థులు డౌన్లోడ్ చేసుకోవాలని ఆయన సూచించారు. పాఠశాలకు సంబంధించిన యూనిఫామ్ ను ధరించి పరీక్ష కేంద్రానికి అనుమతించబోమని ఆయన స్పష్టం చేశారు. పరీక్ష సమయానికంటే గంట ముందు పరీక్ష కేంద్రానికి చేరుకోవాలని సూచించారు. అనివార్య కారణాలవల్ల విద్యార్థులు ఐదు నిమిషాలు ఆలస్యంగా పరీక్షా కేంద్రానికి చేరుకున్న లోనికి అనుమతిస్తామని తెలిపారు. తప్పనిసరిగా 9.35 నిమిషాలకు పరీక్షా కేంద్రంలోకి చేరుకోవాలని సూచించారు. పరీక్ష కేంద్రాలకు సమీపంలో గల బుక్ స్టాల్లను, జిరాక్స్ సెంటర్లను మూసి ఉంచాలని డిఈఓ కోరారు.

## బోరు వేసుకునే విషయంలో అన్నదమ్ములు గొడవ ఇద్దరిని రిమాండ్ తరలించిన పోలీసులు.



అక్షర విజేత ,శివంపేట.

శివంపేట్ మండల కేంద్రంలోని తిమ్మాపూర్ గ్రామంలో రెండు గంటల సమయంలో తిమ్మాపూర్ గ్రామానికి చెందిన బాలయ్య అతని తమ్ముడు బిక్షపతికి బోరు వేసుకునే విషయంలో ముందు రోజు రాత్రి గొడవ జరిగింది. బాలయ్య బోరు వేసుకోకుండా దారి యందు నీళ్లు పెట్టినాడని దానిపై ఇరువురికై గొడవ జరిగి ఎవరి ఇంటికి వారు వెళ్ళినారు కానీ బిక్షపతి తన ఇద్దరు కొడుకులైన ప్రసాద్ మరియు రాజులను రాత్రి అందాజా రెండు గంటల సమయంలో పిలిపించు కొని వీరు ముగ్గురు కలిసి బాలయ్య ఇంట్లోకి అక్రమంగా చొరబడి ఇటుక పేల్లలు మరియు ఇనుపరాడులతో విచక్షణారహితంగా బాలయ్య మరియు తన భార్య మరియు తన ఇద్దరు కొడుకులు కోడలు తలపై మరియు కాళ్లు చేతులపై కొట్టి చంపడానికి ప్రయత్నించినారని శివంపేట పోలీస్ స్టేషన్ లోని ఎస్సై మధుకర్ రెడ్డికి దరఖాస్తు ఇవ్వగా దానిపై హత్యాయత్నం కేసు నమోదు చేసి నిందితులైన బిక్షపతి మరియు అతని కుమారులు ప్రసాద్ రాజులను అరెస్టు చేసి మెదక్ కోర్టులో హాజరు పరిచి రిమాండ్ కు పంపించడం జరిగింది. శివంపేట ఎస్సై మధుకర్ రెడ్డి తెలిపారు.

# టీఎన్జీవోస్ ఆధ్వర్యంలో ఇఫ్తార్ విందు

**ముఖ్యఅతిథిగా హాజరైన ప్రభుత్వ సలహాదారు మహ్మద్ అలీ షబ్బీర్.**



అక్షర విజేత,నిజామాబాద్ ప్రతినిధి :

నిజామాబాద్ పట్టణంలో ఎన్టీఆర్ చౌరస్తా లోని టీఎన్జీవో భవన్ లో నిజామాబాద్ జిల్లా టీఎన్జీవో ఉద్యోగులు ఏర్పాటు చేసిన ఇఫ్తార్ విందుకు ప్రభుత్వ సలహాదారు మహమ్మద్ అలీ షబ్బీర్ హాజరై ప్రత్యేక ప్రార్థనలు చేశారు. ఈ సందర్భంగా షబ్బీర్ అలీ మాట్లాడుతూ పవిత్ర రంజాన్ మాసం ప్రారంభమైన నేపథ్యంలో నిజామాబాద్ పట్టణంలో టీఎన్జీవో ఉద్యోగులు ఏర్పాటు చేసిన ఇఫ్తార్ విందులో ఉద్యోగులతో పాల్గొనడం చాలా ఆనందంగా ఉ%శీ%దని,ముస్లిం సోదర సోదరీమణులు ఉద్యోగుల అందరికీ శుభాకాంక్షలు తెలియజేశారు. తమ ప్రభుత్వం మైనారిటీల అభివృద్ధికి కృషి చేస్తుందని చెప్పారు.కాంగ్రెస్ ప్రభుత్వం ఉద్యోగుల సహకారంతో అధికారంలోకి వచ్చిందన్నారు.

రేవంత్ రెడ్డి అన్ని రంగాల్లోనూ తెలంగాణలో పురోగమించేలా, దేశంలోనే అగ్రరాజ్యంగా ఆవిర్భవించాలని కోరుతూ పవిత్ర రంజాన్ మాసంలో ప్రత్యేకంగా ప్రార్థనలు చేయాలని ఆయన ముస్లిం సామాజిక వర్గానికి విజ్ఞప్తి చేశారు. ఇఫ్తార్ విందు కార్యక్రమంలో టీఎన్జీవోస్ జిల్లా అధ్యక్షులు సుమన్, ను డా చైర్మన్ కేశ వేణు, నరాల రత్నాకర్, టీఎన్జీవోస్ నాయకులు నారాయణరెడ్డి, శంకర్, వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.



## మూగజీవాలన్నింటినీ కాపాడుకోవాల్సిన బాధ్యత మనందరిపై ఉంది ప్రిన్సిపాల్ హర్జిత్ కౌర్



అక్షర విజేత:చిగురుమామిడి:

కరీంనగర్ జిల్లా చిగురుమామిడి మండలం లోని చిన్న ముల్కనూర్ మోడల్ స్కూల్ లో ప్రపంచ పిచ్చుకల దినోత్సవం సందర్భంగా విద్యార్థులకు డ్రాయింగ్ కాంపిటీషన్,పోస్టర్ మేకింగ్,వక్తృత్వ పోటీలు నిర్వహించారు.ఈ సందర్భంగా సైన్సు ఉపాధ్యాయులు మాట్లాడుతూ విద్యార్థులకు పిచ్చుకల సంఖ్య గణనీయంగా తగ్గిపోవడానికి గల కారణాలను వివరించారు.ప్రకృతిలోని ప్రతి జీవి యొక్క ఆవశ్యకతను తెలియపరుస్తూ ఒక జీవి మరొక జీవి పై ఆధారపడవలసి ఉంటుందని ఆహార సమతుల్యత నియమాన్ని గూర్చి వివరించారు.ఈ వేసవికాలంలో మూగజీవాలన్నింటినీ కాపాడుకోవాల్సిన బాధ్యత మన అందరి పైన ఉందని అందుకు గాను విద్యార్థులందరూ తమ ఇంటి పరిసర ప్రాంతాల్లో నీరు, ఆహార పదార్థాలను పక్షుల కోసం ఉంచవలసిందిగా కోరారు.విద్యార్థులు వివిధ రకాల పక్షుల యొక్క గూళ్లను సేకరించి, పిచ్చుకలకు.పక్షులకు అవసరమైన వాటర్ ఫీడర్ లను తయారుచేసి ప్రదర్శించారు. విద్యార్థులు వేసిన నాటకాలు,సాంస్కృతిక కార్యక్రమాలు విద్యార్థులందరినీ ఆలోచింపజేసే విధంగా ఉన్నాయి.వివిధ కాంపిటీషన్ లలో గెలుపొందిన విద్యార్థులకు ప్రిన్సిపల్ హర్జిత్ కౌర్ బహుమతులను అందజేశారు. ఈ కార్యక్రమం లో ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## గణపురం సూపర్డెంట్ గా నాగేశ్వరరావు

అక్షర విజేత ,గణపురం:



గణపురంమండల ప్రజా పరిషత్ కార్యాలయం లో సూపర్డెంట్ గా ఎం నాగేశ్వరరావు. గురువారం బాధ్యతలు చేపట్టారు. గత కొన్ని సంవత్సరాలుగా సూపర్డెంట్ పోస్టు ఖాళీగా ఉంది. దీంతో ములుగు ఎస్సీ కార్పొరేషన్ లో పనిచేస్తున్న నాగేశ్వరరావును సూపర్డెంట్ గా గణపురం కు బదిలీ చేశారు.నాగేశ్వరరావు బాధ్యతలు చేపట్టి గణపురం మండలం ఎంపీడీవో ఎల్ భాస్కర్ ను మర్యాదపూర్వకంగా కలవడం జరిగిందని తెలిపారు.

printed , published and owned by DR.B.ANILKUMAR, @ 407 THARNAKA , HYDERABAD , Telangana state.published at DAIWIK PUBLICATIONS pvt.ltd.printed at SNEHITHA PRINTERS H.NO:2-6 , Warangal Dist.Telangana state ,EDITOR DR.B.ANILKUMAR ,RNI NO TELTEL/2021/ 81079, cell :7702866885 ,vijethatelugudaily@gmail.com